గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు,

స్థాపితము 1926 రిజిష్టరు నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 268 * హైదరాబాదు 13—10—1963 ఆదివారం * 6 పేజీలు 10 నయాపైసలు

102247

రక్షణ నిధి నుండి సైనికుల కోసం రు. 21.57 లక్షల విడుదల

న్యూఢిల్లీ, అక్టో 12

సైన్యాలసంక్షేమం నిమిత్తం జాతీయరక్షణనిధి నుండి రు 2157000 లను సైనికాధికారులకు ఇచ్చారు. ఇందులో రు. 1550000 మొత్తాన్ని చైనాతో యుద్ధంలో చనిపోయిన వారి కుటుంబాలకై పేటాయించారు. మరో రు. 417000 భారత యుద్ధ ఖైదీలకు దుస్తులు, ఇతర ఆహార పదార్థాల సప్లయికి వెచ్చించబడింది. మరో లక్షన్నర రూపాయలు అగ్రస్థావరాల్లో పర్యటించిన బృందాల ఖర్చుకు వ్యయమైంది. పరటాయించబడిన యుద్ధ ఖైదీల సౌకర్యానికై రు. 40 వేలు ఖర్చు చేశారు.

భారత గస్తీ కేంద్రంపై పాకిస్తానీల దాడి

కాశ్మీర్ కొత్త మంత్రి వర్గ ప్రమాణస్వీకారం

7 గురు మంత్రులు, 4గురు సహాయ మంత్రులు

శ్రీనగర్, అక్టో 12

షంసుద్దీన్ ముఖ్యమంత్రిగా 7 గురు మంత్రులు, నల్గురు ఉప మంత్రులుగల కాశ్మీరు నూతన మంత్రి వర్గము ఈ ఉదయము ప్రమాణ స్వీకారం చేసింది.

కాశ్మీరు గవర్నరు డా॥ కరణ్ సింగ్ రాజభవన్‌లో మంత్రి వర్గ ప్రమాణ స్వీకారానికి అధ్యక్షత వహించారు.

నేడు ప్రమాణ స్వీకారము చేసిన మంత్రులు వీరు: షంసుద్దీన్ [ముఖ్యమంత్రి], హర్‌బన్స్ సింగ్ ఆజాద్, దీనానాథ్ మహజన్, అయూబ్ ఖాన్ షేర్, మియాసుద్దీన్, కుషల్ బాకులా మన్ మోహన్ నాథ్ కాక్. ఉప మంత్రులు: భగత్ ఛజ్జురాం, అక్షర్ నాథ్ శర్మ, మీర్ గులాం మహ్మద్, కేన్వర్ సాగర్ సింగ్.

నేడే మంత్రి వర్గ సభ్యులకు ఆయా శాఖల విభజన జరిగింది. ప్రమాణస్వీకారానంతరం మంత్రి వర్గం తొలి సారి సమావేశం జరిపింది కూడా.

[ఇటీవల ప్రతిపాదించబడిన మార్పుల ప్రకారం కాశ్మీరు ప్రధానిని ముఖ్యమంత్రి అనీ కాశ్మీరు సదర్ ఇ రియాసత్‌ను గవర్నరుఅనీ త్వరలోనే వ్యవహరించబోతారు కాబట్టి పాతకులసౌకర్య సౌలభ్యాలకయి నూతన మంత్రివర్గం వార్తలో ముఖ్యమంత్రి, గవర్నరు పదాలను వాడుతోంది.]

మంత్రివర్గ సమావేశానికి ముందు షంసుద్దీన్ ప్రభుత్వ శాఖల అధిపతులు. ఉన్న తాధికారుల సమావేశంలో ప్రసంగించారు. మాజీ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ పిడ్కోలు ప్రసంగం కావించారు.

తూర్పు పాకిస్తాన్‌లో తుఫానుకు 142 మంది బలి

ఢాకా, అక్టోబర్ 12

ఈవారములో తూర్పు పాకిస్తాను లోని బారిసాల్ జిల్లాకు సంభవించిన తుఫాను కారణంగా మృతులైన వారి సంఖ్య 142 వరకూ ఉన్నట్లు కాజా అధికార వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ తుఫాను కొమిల్లా, నవఖాళీ జిల్లాలకు కూడా తాకింది.

కేవలం బారిసాల్ జిల్లాలోనే 97 మంది మరణించారనీ ఈ తుఫానువల్ల 70వేల మంది నష్టపోయారనీ తెలుస్తున్నది.

మున్సిపల్ కాంగ్రెసు పార్టీసమావేశంనుండి అధికారపక్షంవాకౌట్

--అనంతర చెల్లనిఎన్నికలు

హైదరాబాద్, అక్టో 12

కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తల ఎన్నిక నిమిత్తము 18 మంది కార్పొరేటర్ల కోరిక ననుసరించి నేడు ఏర్పాటైన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సమావేశం అక్రమం, చట్ట విరుద్ధం, చెల్లరానిదంటూ మాజీ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాంజ్ నాయకత్వాన 17గురు కార్పొరేటర్లువాకౌట్ జరిపారు.

మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ కె.వి. పండరినాథ్ ఈ సమావేశము ఏర్పాటు చేశారు. పార్టీ నాయకుడు శ్రీ జిలానీ హాజరుగా లేనందున సమావేశానికి అధ్యక్షత వహించేదుకు శ్రీ హెచ్. ఆర్. శ్యామారావు, శ్రీ వేదప్రకాశ్ దుసాంజ్‌ల పేర్లు ప్రతిపాదింపబడ్డాయి. మొత్తము 61 మందికి 28 గురు కార్పొరేటర్లే హాజరుగా ఉన్నారు. భిన్నవాదుల వర్గానికి చెందిన శ్రీ శ్యాంరావుకు ఎక్కువ ఓట్లు రావడంతో ఆయనను సమావేశానికి అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. అసలు ఒక సమావేశం ఏర్పాటుచేయబడి ఉండగా మరో సమావేశం అత్యవసరముగా ఏర్పాటు చేయడం అక్రమమనీ పైగా ప్రత్యేక సమావేశంలో ఏదో ఒక్కటే అంశం చర్చనీయాంశము కావాల్సి ఉండగా మూడుఅంశాలు అజెండాలో చేర్చడం కూడా చట్ట విరుద్ధమనీ శ్రీ దుసాంజ్ ఆక్షేపణ తెలిపారు. దానికి శ్రీ పండరినాథ్ జవాబు చెప్పారు. అనంతరం అధికార పక్షం సమావేశంలో పాల్గొనాదని నిర్ణయించుకొని శ్రీ దుసాంజ్ నాయకత్వాన వాకౌట్ జరిపింది.

ఈ వాకౌట్ జరిగిన సమయానికి సమావేశములో 41మంది ఉన్నారట. డిప్యూటీమేయరు శ్రీ కొండల్ రెడ్డి తెలియజేసిన ప్రకారము తనవర్గము వారు తటస్థంగా ఉన్నారనీ తరువాత తనవర్గములోని మోసిన్ బేగ్ అను కార్పొరేటరును డిప్యూటీ నాయకునిగా ఎన్నుకోగా ఆతడు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

వాకౌట్ జరిపినవారు వీరు:

శ్రీయుతులు వేదప్రకాశ్ దుసాంజ్, కె. నరసింహాచారి, బి. ఎం. రాజ్, శంకరసింగ్, జగదీశ్, భీష్మదేవ్, వై. రంగనాయకులు, టి అంజయ్య, రాజ్ పాల్, బాలారాం, యాదగిరి, అబూ బాకర్, పి. స్వామి, ఎం. స్వామి, కె. ఆర్. అబ్బయ్య, బుద్ధరాం గుప్త, శ్రీమతి ఆశాదేవి.

వాకౌట్ అనంతరం ఎన్నికలుజరిగి ఈ దిగువవారు కార్యకర్తలుగా ఎన్నికయినట్లు తెలుస్తున్నది;

మాజీ డిప్యూటీ మేయరు శ్రీ జయాచారి పార్టీ నాయకుడు, మోసిన్ బేగ్ ఉపనాయకుడు, కె.వి. పండరినాథ్ మళ్ళీ కార్యదర్శి, జి.వి.ఆర్. రెడ్డి సంయుక్త కార్యదర్శి, ఎం. వెంకటేశం చీఫ్ విప్, ఎస్. సత్యనారాయణశాస్త్రి కోశాధికారి, రామూర్తి నాయుడు, జి. గాడయ్య, బి. మాణిక్యం, కె. నరసింహాచారి, రామరాజు, కె. రంజిత్ సింగ్, ఎర్రోళ్ల రంగనాయకులు, ఎ. ఏ. బషీర్ ఖుర్షీ.

మూడుదినాల్లోగా స్థాయీ సంఘ సభ్యత్వం నుండి రాజీనామా ఇవ్వాల్సిందిగా మేయరును కోరుతూ తీర్మానము కూడా చేయబడిందట. ఆ ఖాళీకి పోటీ చేసేందుకు శ్రీ రామ్మూర్తి నాయుడును అభ్యర్థిగా కూడా నియమించారట.

లక్నోలో విద్యార్థులు, పోలీసులమధ్య ఘర్షణ

15 మంది పోలీసులకు, 8 గురు విద్యార్థులకు గాయాలు

లక్నో, అక్టో 12

కొన్ని స్థానిక కళాశాలల విద్యార్థులు, పోలీసులమధ్య ఇక్కడ ఘర్షణ జరిగినది. మూడుమార్లు రాళ్లు రువ్విన సంఘటనలలో 15 మంది పోలీసులకు, ఎనిమిదుగురువిద్యార్థులకు గాయాలు తగిలినవి. నలుగురు విద్యార్థులు ఇంత వరకు అరెస్టు అయ్యారు ఒక ఉపాధ్యాయినిపై అరాచకం జరిపారన్న ఆరోపణపై వారిలో ఇరువురు అరెస్టు అయ్యారు.

ఒక స్థానిక కళాశాల విద్యార్థులు రోడ్డుమధ్యన నిలుచొని ప్రభుత్వ బస్సును నిలిపివేయడంతో పరిస్థితి విషమించినదనీ, విద్యార్థులు రాళ్ళు రువ్వారనీ అధికారులు తెలిపారు.

ఈ వార్త తెలిసి పోలీసులురాగా, వారిపైన గూడా విద్యార్థులు రాళ్లు రువ్వడం ప్రారంభించారు. అదనముగా పోలీసు బలగం రావడంతో విద్యార్థులు కాలికి బుద్ధిచెప్పారు. విద్యార్థులు పోలీసులపై లాఠీఛార్జీ సల్పలేదనీ జిల్లా అధికారులు తెలుపుతున్నారు.

సమావేశాలు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్లవాడడాన్ని, లారీలు, కట్టెలు, వంటి ఆయుధాలను తీసుకపోకుండా జిల్లా మజిస్ట్రేటు 144 జి.సి.సి. అమలుపరచారు.

నూతన పాక్ హైకమీషనర్

న్యూఢిల్లీ, అక్టోబరు 12

భారతదేశములో పాకిస్తాను హైకమీషనరుగా నియమింపబడిన ఎం. అర్షద్ హుస్సేన్ ఈవేళ తన అధికార పత్రాలను రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణకు సమర్పించారు.

ఫర్నిచర్ ధ్వంసం, రికార్డులు మాయం

తిరిగి పంపివేయబడిన అక్రమ ముస్లిం వలసదారుల మద్దతు

షిల్లాంగు, అక్టోబరు 12

తూర్పు పాకిస్థాన్‌లోని సిల్హెట్ జిల్లా సరిహద్దులలో ఉన్న ఖాసీ-జాంతియా కొండల ప్రాంతంలోని తమాబిల్ అనుచోట చిట్ట చివరి భారత గస్తీ కేంద్రం మీద వంద మంది పాకిస్థానీలు తూర్పు పాకిస్థాన్ రైఫిల్ దళం వారి మద్దతుతో ఈవేళ దాడి చేశారు.

ఈ దాడి జరిపిన పాకిస్థానీలు నిరాయుధంగా ఉన్న భారత పోలీసులపై దౌర్జన్యం జరిపారు. వారికి ఇందువల్ల గాయాలు కూడా తగిలినట్లు అధికారిక్యా తెలియపచ్చింది.

గస్తీ కేంద్రముమీద దాడిచేసిన పాకిస్తానీలు అక్కడి ఫర్నిచర్ అంతానాశనము చేశారు. అక్కడి పత్రాలు ఫైళ్లు అన్నీ వెంట తీసుకు పోయారు.

అస్సాంనుండి దర్రంగే జిల్లాకు తిరిగి పంపించి వేయబడిన పాకిస్తానీ ముస్లిము అక్రమ వలసదారులుకూడా ఈ పాకిస్తానీ దాడి దారులకు మద్దతుగా వచ్చినట్లు అధికార వర్తమానం ద్వారా తెలుస్తున్నది. వీరు 103మంది ఉన్నారు. వీరిని తంబిల్ గస్తీ కేంద్రానికి తెచ్చి అక్కడ వేర్లు వివరాలు నమోదుచేసి తిరిగి సిల్హెట్ జిల్లాలోకి పంపివేశారు. వీరు తిరిగివెళ్ళిన పిమ్మట అక్కడి పాకిస్తానీలనుపోత్సహించి ఈ దాడికి పురికొల్పినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో ఈయేడు కాటక పరిస్థితులు కల్గలేదు!

వ్యవసాయమంత్రి బలరామిరెడ్డి ప్రకటన

తిరుపతి, అక్టో 12

రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎక్కడా ఖరీఫు పరిస్థితులు సంభవించలేదనీ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఏ. బలరామిరెడ్డి ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

జాగానే వర్షంపడినదనీ, పంట పరిస్థితి కూడా సంతృప్తికరంగా ఉందనీ ఆయన అన్నారు.

చిత్తూరు జిల్లాలో ధాన్యంధర తగ్గిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా, ఇది రాష్ట్రంలో సమర్థమంతమైన ఎగుమతి సంస్థ కొరబడటమే కారణమని మంత్రి చెప్పారు.

రష్యాతో చైనా దౌత్యసంబంధాలు తెగతెంపు చేసకోదు: చౌఎన్‌లై

టోకియో, అక్టో 12

చైనా-రష్యా విభేధాలు కేవలం సైద్ధాంతికమేననీ, రష్యాతో చైనా దౌత్యసంబంధాలను తెగనె పులుచేసుకోవడంగానీ యుద్ధానికి దిగడంగానీ జరుగదనీ చైనా ప్రధానమంత్రి చౌఎన్‌లై చెప్పినట్లు పెకింగులోని జపాన్ విలేఖరులద్వారా తెలియవచ్చినది.

ఈ విషయాన్ని చైనా ప్రధాన మంత్రి జపాన్ మాజీ ప్రధాని షిబాషికి ఇటీవల చెప్పినట్లు విలేఖరులు తెలుపుతున్నారు.

చైనా, పైదాడిజరిగేపక్షములో సోవియట్ యూనియన్ తమ సహాయానికి రాగలదని భావిస్తున్నామని చౌఎన్‌లై అన్నారు.

చైనా రష్యాలు చేసుకున్న స్నేహపూర్వక ఒడంబడిక ఇంకా కొనసాగుతూనే ఉన్నదనీ ఆయన అన్నారు.

ప్రమాణ స్వీకారం నేడే

శ్రీనగర్, అక్టో 12

జమ్మూ— కాశ్మీరు నూతన నాయకుడు షంసుద్దీన్ మంత్రి వర్గంలో 7గురు మంత్రులుంటారు, రేపు ప్రమాణస్వీకారం జరుగుతుంది.

నూతన కాశ్మీరు మంత్రివర్గములో నల్గురు సహాయమంత్రులు కూడా వుంటారు.

తెలంగాణాలో ట్రేనింగ్ పొందని టీచర్లతొలగింపుఉత్తర్వు నిలుపుదల

విద్యా మంత్రినిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 12

తెలంగాణ ప్రాంతంలో ట్రెయినింగ్ పొందని టీచర్లను తొలగించాలంటూ ఈమధ్య కావించబడిన ఉత్తర్వులను అమలు పరచకుండా నిలుపుదల చేయడానికి విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు నిర్ణయించారు. ఈ ఉత్తర్వువల్ల కొన్నివేలమందికి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఇప్పుడు తప్పింది.

విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుకు ఈ ట్రెయినింగ్ కాని ఉపాధ్యాయుల నసన్యా నివేదించబడింది. విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టరూ కూడా ఈ విషయం ఆలోచించివారిని తొలగించాలన్న ఉత్తర్వు అమలు కాకుండా నిలుపడానికి సమ్మతించారు.

తెలంగాణాలో 1956 నవంబరు 1 తరువాత ట్రెయినింగ్ పొందని ఉపాధ్యాయుల నియామకంజరిగింది. 1958లో ఇటువంటి వారిని నియమించవచ్చునని ఉత్తర్వుచేయబడిందిగాని, వీరంతా శాశ్వతోద్యోగులుగానే పరిగణించబడుతున్నారు. చివరకు వారిని తొలగించాలనే ప్రతిపాదన వచ్చింది. ఆ నిర్ణయంవల్ల వేలాది టీచర్లు ఉపాధి కోల్పోయేట్లు కనిపించింది. దీనిపై ఉపాధ్యాయసమితి ఆందోళన చేసింది. విద్యామంత్రి ఈ ఉత్తర్వును నిలుపుచేసినందుకు శాసన మండలి సభ్యుడు శ్రీ పి. నరసింగరావు అభినందిస్తూ ప్రకటన చేశారు.

ఆసియాలో వరిపంట మెరుగయ్యే అవకాశాలు

లండన్, అక్టో 12

ఆసియాలో వరిపంట పరిస్థితి మెరుగుపడి ఎగుమతులు నెమ్మదిగా ఎక్కువయ్యే అవకాశాలు కలవని కామన్ వెల్తు ఆర్థిక సంఘం నివేదికలో ఉన్నది.

జూలై ఆఖరులోనూ, ఆగస్టు ప్రారంభంలోనూ ముమ్మరంగా వర్షాలు కురిసినందున ఉత్తర భారతంలో వరిపంట పరిస్థితి బాగుపడినది.

బర్మాలో వరదల కారణంగా పెద్ద నష్టమేమీ జరుగలేదు. తాయిలెండ్‌లో కూడా వర్షములు కురిసి ఆందోళనను తగ్గించినవి.

బర్మాలోనూ, తాయిలెండ్‌లోనూ ఆలస్యంగా వర్షములు ప్రారంభమైనందున పంట ఆలస్యమవుతుంది. బర్మాలో 80,00,000 టన్నుల వరి పండుతుందని అంచనా.

బియ్యం ఎగుమతులు కిందటి సంవత్సరంకంటే 1963 లో ఎక్కువైనవి. అమెరికానుంచి బియ్యం ఎగుమతులు కిందటి సంవత్సరంకంటే ఎక్కువగా జరుగుతున్నవి.

కంబోడియా, దక్షిణ వియత్నామ్ నుంచి కూడా బియ్యం ఎగుమతులు ఎక్కువైనవి.

ఇంతవరకూ లభించిన వివరముల ప్రకారం-చైనానుంచి కిందటి సంవత్సరంకంటే ఎక్కువగా బియ్యం ఎగుమతి అయినవి.

శ్రీలంకలో బియ్యానికి బదులు రబ్బరు తీసుకునే ఒప్పందం చైనా చేసుకొనడం ఈ ఎగుమతులకు కారణమై ఉంటుంది.

అలెప్పీలో తపాలా బట్వాడాకు మహిళలు

అలెప్పీ, అక్టో 12

కేరళ రాష్ట్రంలోని అలెప్పీ నగరములో మహిళల్ని పోస్టుమన్‌లుగా నియమిస్తున్నారు. ఇటీవలగా అలా నియమింపబడిన ఇద్దరు మహిళలు నగరంలో తపాలా బట్వాడా కావిస్తున్నారు.

అమెరికా, రష్యా చే నిర్బంధితుల విడుదల

వాషింగ్‌టన్, అక్టో 12

గూఢచార వృత్తి జరిపారన్న ఆరోపణపై నిర్బంధింపబడిన ఇద్దరు అమెరికా పౌరులను సోవియట్ యూనియన్ విడుదల చేసినట్లు విదేశాంగశాఖ ప్రకటించినది.

సోవియట్ యూనియన్ తరపున గూఢచారం జరపడానికి కుట్ర జరిపారన్న ఆరోపణలపై జులై రెండవ తేదీనాడు అరెస్టు కాబడ్డ ఐక్యరాజ్య సమితిలోని ఉద్యోగులైన ఒక వ్యక్తినీ ఆయన భార్యనూ [ఇద్దరూరష్యన్లే] అమెరికా గతరాత్రి విడుదల చేసింది.

ప్రతిబిల్లు పైన న్యాయవాదుల పరిశీలన

ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని పశ్చిమ భారత న్యాయవాదుల సంఘానికి సూచన

బొంబాయి, అక్టోబరు 12

ప్రభుత్వం ప్రకటించిన ప్రతిబిల్లును పరిశీలించి సూచనలు పంపేందుకు అనువుగా పశ్చిమ భారత న్యాయవాదుల సంఘము ఒక కమిటీని నియమించడం మంచిదని మహారాష్ట్ర తాత్కాలిక గవర్నరు శ్రీ హెచ్. కె. వైనానే డొక సూచన చేశారు.

పశ్చిమ భారత న్యాయవాదుల సంఘము శతాబ్ద్యుత్సవాలు నేడు శ్రీ వైనాని అధ్యక్షతన ఇక్కడజరిగాయి. న్యాయవాదులుకూడా పౌరులేకాబట్టి పౌర స్వాతంత్ర్యంతో చట్టవిరుద్ధమైన జోక్యము ఉండకుండా దేశస్థుల్ని రక్షించేందుకు గట్టిగా అప్రమత్తముగా ఉండాలని ఆయన కోరారు.

కోర్టులకుపోతే ఫీజుల భారము అధికముగా ఉంటుందన్న విషయం ప్రస్తావించి శ్రీ వైనానీ ఫీజుల పట్టికను పరిశీలించి పరేయ అంశాలలో ఫీజులు అధికముగా ఉంటున్నాయో తెల్పిసూచించాల్సిందిగా న్యాయవాదుల సంఘాన్ని కోరారు. దానిపై ప్రభుత్వాన్ని ఈ ఫీజుల తగ్గింపు విషయమై కదల్మ వచ్చునని ఆయనసూచించారు.

ఈమధ్య సివిల్ కోర్టుల అధికారం తప్పించబడి ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు ఎక్కువవుతున్నదనీ ఈ ట్రిబ్యునల్సు వ్యవహారముకూడా పరిశీలించి వేటిని రద్దు పరిచి తిరిగి అధికారము సివిలు కోర్టులకు దత్తం చేయవచ్చునో కూడా పరిశీలించాలనీఆయనకోరారు.

పశ్చిమ భారత న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. డబ్ల్యు. అదిక్ స్వాగతం చెప్పారు. శతాబ్ద్యుత్సవ సంఘ అధ్యక్షుడు శ్రీఆర్.ఎన్. జాగిర్దార్ సంఘం చరిత్రను తెలియజేశారు.

హుజూరాబాద్‌లో విద్యార్థుల నిరహారదీక్ష

ప్రధానోపాధ్యాయుని అక్రమ చర్యల పట్ల నిరసన

హుజూరాబాద్, అక్టో 12

బి.టి.ఎస్. ప్రధానోపాధ్యాయిని చట్ట విరుద్ధముగా విద్యార్థుల వేతనములనుండి కొన్ని వేల రూపాయలను అపహరించిన కారణముగాదానినిప్రతిఘటించుచు విద్యార్థులు 1వ శారీఖు నాడు ఆమెకు నిరసన పత్రమునందచేసిరి.

ఆమె దాన్ని లక్ష్యపెట్టక విద్యార్థులు ఆ విధేయతతో ప్రవర్తించుచున్నారని, రౌడీ చర్యలు చేయుచున్నారని నిందమోపి పోలీసురక్షణ కోరినదని తెలుస్తున్నది.

కాని ప్రధానోపాధ్యాయిని విద్యార్థులు రౌడీ చర్యలకు పాల్పడ్డారని అవనిందవేసి పోలీసుదళాన్ని విద్యార్థుల వసతి గృహముల చుట్టు రేయింబవళ్ళు గస్తీకి ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది.

ఈ నెల ఒకటవ తేదీనాడు బి. టి. యస్. విద్యార్థులు ప్రధానోపాధ్యాయిని అక్రమచర్యలకు నిరసన పత్రమును అందజేసి సమ్మె ప్రారంభించారు. కాని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి పర్యటన కారణముగా, పెద్దల విజ్ఞప్తిని గౌరవించి అక్టోబరు 2 నాడు విద్యార్థులు సమ్మెవిరమించుకొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన వాయిదా వేయబడినది. కాబట్టి అక్టోబరు 7 నాడు సమ్మె తిరిగి ప్రారంభించారు. విద్యార్థులు ఆఫీసుముందు కూర్చొని మౌనవ్రతము పాటించారు.

విద్యార్థులు తన చీరెంచినారని, అవమానించినారని, ఆఫీసుదారి అడ్డగించినారని, పోలీసు స్టేషన్‌లో ప్రధానోపాధ్యాయిని కొందరిపై కేసుపెట్టినదని తెలుస్తున్నది.

విజయవాడ భూగర్భ మురుగు పారుదల పథకం

అమలులో లోపాలకారకులను విచారించాలని శ్రీ ఎ. సి. సూచన

(గోలకొండ పత్రిక విలేఖరి)

విజయవాడ, అక్టో 12

భూగర్భ మురుగు పారుదల పథకం సక్రమంగా అమలు జరగకపోవడానికి బాధ్యులైన వారిని శిక్షించాలనీ, ఇందుకు ఎంత సొమ్ము దుర్వ్యయం అయిందో విచారించాలనీ, ప్రదేశ్ పబ్లికు వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇక్కడ విజయవాడ పురపాలక సంఘం వారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానంచెపుతూ హెచ్చరించారు.

చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఖుద్దూస్ స్వాగత వక్త సమర్పించారు.

విజయవాడలోగల పబ్లికు వర్క్సు శాఖ స్థలాలు మున్సిపాల్టీకి అప్పగించినా, పార్కులను నిర్మించలేదనీ, అలా జరిగే పక్షంలో తాము వాటిని తిరిగి తీసుకుని ప్లాట్లుగా విభజించి ఇండ్లు, కొట్లు నిర్మించగలమనీ ఆయన స్పష్టీకరించారు. ఈ కాల్వగట్లను మున్సిపాల్టీకి స్వాధీనపరచి రెండు సంవత్సరాలు దాటింది.

కమిషనరు శ్రీ మహ్మదలీ అభినందనలు తెలిపారు.

పట్టణ కాంగ్రెసు సన్మానం

గాంధీజయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డికి, అబ్కారీశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుకూ సన్మానం చేశారు.

జిల్లా కాంగ్రెసు, పట్టణకాంగ్రెసు సంఘాలు పలుసంస్థల ప్రతినిధులు మంత్రులకు సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ సుబ్బారెడ్డి సమాధానంఇస్తూ కాంగ్రెసు సంస్థలు సన్మాన పత్రాలను గాక ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరించాలన్నారు.

సూర్యుడు చంద్రుడుమున్నగు గ్రహాలకు తేజస్సును ఇస్తున్నట్లే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నుంచి తాము శక్తిని పొందుతున్నామనీ తాము ఏమి చేసినప్పటికీ అది ముఖ్యమంత్రికి చెందవలసి వున్నదనీ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావుమాట్లాడుతూ, ప్రజలు దొంగసారా బట్టీలను ప్రోత్సహించరాదన్నాడు. నీరా సంఘాల అభివృద్ధికి కృషి చేయుమన్నారు.

కేవలం శాసనాలవల్ల మద్యనిషేధం అమలుజరుగదన్నారు. ఈ అలవాటుగల వ్యక్తులు దాన్ని మానుకోవాలన్నారు. దానికి మంత్రులు మొదలుకొని, కాంగ్రెసువాదులవరకూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య స్వాగతము చెప్పారు.

శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, గుత్తారామారావు చింతమనేని భీమయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అభినందనలు తెలిపారు.

స్వర్గీయ పోతిన గణపతిరావు పాత్రుడు శిలావిగ్రహ ఆవిష్కరణ:

మాజీ చైర్మన్ శ్రీ పోతిన గణపతిరావు పాత్రుడు శిలావిగ్రహాన్ని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. శ్రీ ఎం.ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

డాక్టరు టి.వి.ఎస్. నలపతిరావు, చదలవాడ పిచ్చయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ఇటలీ, హైటీ ప్రమాద బాధితులు

భారత రెడ్‌క్రాస్ సంస్థ హాయం

న్యూఢిల్లీ, అక్టో 12

ఇటలీలో నిన్న కొండకూలి సరస్సు నీరుపొంగి లోయలోఉన్న గ్రామాలు తుడిచిపెట్టుకు పోయిన సందర్భముగా నష్టపోయిన వారి సహాయానికై భారత రెడ్‌క్రాస్ సంఘం 200 ఉన్ని దుప్పట్లను 200 దుస్తుల్ని పంపదలిచింది. అధికవిటమిన్‌లుగల మాత్రలు టాబ్లెట్లను, నూలు వస్త్రాలను, క్యూబా, హైటీ, ట్రినిడాడ్ టొబాగోల్లో తుఫానుబాధితుల కోసము పంపాలని కూడా భారత రెడ్‌క్రాస్ సంస్థ నిర్ణయించింది.

ఇటలీలో జరిగిన ఘోర ప్రమాదములో నష్టపడినవారి పట్ల సంతాపం వెల్లడిస్తూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఒకసందేశాన్ని ఇటలీ అధ్యక్షునికి నేడు పంపారు.

హైటీ తుఫాను ప్రమాదములో మృతుల సంఖ్య 5వేల వరకూఉన్నట్లు నేడు కొత్త వార్త వెల్వడింది.

మల్టి కాంప్లెక్స్ ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2.

నేడే చూడండి!

శ్రీ కౌసల్య ప్రొడక్షన్స్:

నువ్వా నేనా

సంగీతం: కె. వి. మహదేవన్.

తారా: కాంతారావు, దేవిక, కన్నాంబ, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల.

జగత్

(సైదాబాద్) హైద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30.

4 వ వారము

అత్యద్భుత భావోన్మేషనంతో మానవ సమాజ విలువలను నిర్దుష్టంగా చిత్రించిన గాథ.

సదాశివ్ చిత్రాన్:

బేగానా

నిర్మాత, దర్శకుడు: సదాశివ్ జె. రావు కవి

సంగీతం: సఫల్ జగ్ మోహన్

* ధర్మేంద్ర, సుప్రియ, బాబులు, సైలేష్‌కుమార్, ఆగ.

రాయల్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

— శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం!

అలంకార్ చిత్రా (హైద్రాబాద్) సమర్పించు:

నాగదేవత

—తెలుగు—

రీగల్ సెలెక్టు

బైరాన్‌పల్లి బోలారం

ఆటలు: 3-15, 6-15, 9-30

—ఉషా ఫిలిమ్స్ విడుదల.

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ ఏకాదశి వ 12-22 ముఖ రా 10-47 ఉ వ 10-9 మొ: 11-50 వరకు (శాలివాహన శకము: 21-7-1885) 13-10-1968 ఆదివారము

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ ద్వాదశి వ 1-18 పూ ఫ రా 12-27 ఉ వ 7-20 మొ: 9.3 వరకు (శాలివాహన శకము: 22-7-1885) 14-10-1968 సోమవారము

> "బలితపుటురి గ్రామంబున నిలుచుట యారజ్జు ద్రెవ్వనీలిగి సుమతుల్ వెలుడిచని సుఖులగుదు రవ్వల నెఱుఁగరు పడుదురంద వత్సదురాత్ముల్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 అక్టోబరు 1968

ఆదివారము

కాంగ్రెసు అధ్యక్షపదవి

—(o)—

ఈసారి కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ కామరాజ్ నాడార్‌ను ప్రతిపాదించవలెనని అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము తీర్మానించినది. అందుచేత యీ యెన్నిక యేకగ్రీవము గా జరుగగలదనుట నిస్సందేహము. కొన్ని నెలల నుండి అధ్యక్షపదవి అభ్యర్థిని గూర్చి రాజకీయవర్గాలలోఊహాగానాలు జరుగుచుండినవి. ఈ ఊహాగానాలలో ముఖ్యముగా ముగ్గురు నలుగురిపేర్లు చర్చించబడుచుండెను. అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గము చేసిన తీర్మానము ఫలితముగా యీ ఊహాగానాలు అంత మొందినవి. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్ష పదవి తమకు యిష్టములేకపోయినప్పటికిని పెద్దల ఒత్తిడి వలన శ్రీ కామరాజ్ యిందుకు అంగీకరించినట్లు తెలియుచున్నది. శ్రీ కామరాజ్ అభ్యర్థిత్వము రాజకీయ వర్గాలలో యెటువంటి ఆశ్చర్యమునకలిగించలేదు. ఈసారి గూడ కాంగ్రెసు అధ్యక్షపదవి దక్షిణానికే లభించగలదని కొన్ని నెలల క్రింద శ్రీ లాల్ బహద్దురుశాస్త్రి హైద్రాబాద్‌లో చేసిన ఉపన్యాసాల వలనను, తదనంతర సంఘటనల వలనను భావించబడుచుండెను.

శ్రీ కామరాజ్ సంస్థాగత కార్యకాలాపాలకొరకు యెక్కువ సమయమును వినియోగించవలెనను ఉద్దేశ్యముతో తమ ముఖ్యమంత్రి పదవిని వదలుకొనినారు. మద్రాసు రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి పదవి త్యాగము చేయవలెనని శ్రీ కామరాజ్ చేసిన నిర్ణయము విస్తృతమై అఖిల భారత స్థాయి పథకముగా రూపొందినది. నిజమే; కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెసు అధ్యక్ష పదవి ప్రాధాన్యము తగ్గినట్లు రాజకీయ వర్గాలలో భావించబడుచున్నది. దక్షత, పలుకుబడిగల నాయకులు ప్రభుత్వములో ప్రవేశించినందు వలన సంస్థాగత కార్యకలాపాలకు తగిన సమర్థులు దొరుకకపోవుట సంస్థ దౌర్బల్యమునకు కారణభూతమైనది. వాస్తవ పరిస్థితిని సకాలములో గుర్తించి తగు చర్యలు తీసుకొనక పోయినచో సంస్థ మరింత బలహీనమైపోవు ప్రమాదము యేర్పడెడిది. అందుచేత కాంగ్రెసు అగ్ర నాయకత్వము సంస్థాగత కార్యకలాపాల కొరకు అరుగురు కేంద్ర మంత్రులను, అరుగురు ముఖ్యమంత్రులను కేటాయించినది. ఈపన్నెండుగురు పదవీత్యాగము చేసి కార్య రంగములో ప్రవేశించినారు. ఇందులో ఒక్కరగుటయే గాక యీ పథకము రూపొందుటకు కారణభూతులయిన శ్రీ కామరాజ్‌ను కాంగ్రెసు అధ్యక్షులుగా చేయుటసముచితముగా నున్నది. శ్రీ కామరాజ్ యెన్నికతో కాంగ్రెసుచరిత్రలో ఒక క్రొత్త అధ్యాయము ప్రారంభము కాగలదని చెప్పవచ్చును.

దేశ కాల పాత్రముల ననుసరించి రాజకీయరంగమున నాయకత్వ నిర్ణయము చేయవలసియుండును. ఇంగ్లీషువారు మన దేశమును పాలించినప్పుడు అప్పటి పరిస్థితులకు, అవసరాలకు అనుగుణమైన నాయకులు ఉద్భవించి దేశ స్వాతంత్ర్య సాధనకు కృషి గావించినారు వీరిలో దాదాభాయి నౌరోజీ, బాలగంగాధర తిలక్, మహాత్మా గాంధి, జవహర్లాల్ నెహ్రూల వంటి దిగ్దంతులు మనకు గోచరించుచున్నారు. శ్రీ కామరాజ్ దాదాభాయి నౌరోజి వంటి మహామేధావి కాకపోవచ్చును; బాలగంగాధరతిలక్ వంటి మహావిజ్ఞాని కాకపోవచ్చును; మహాత్మాగాంధీ వంటి మహాప్రవక్త కాకపోవచ్చును; శ్రీ జవహర్లాల్ నెహ్రూవంటి భావుకుడు, ప్రపంచమహానాయకుడు కాకపోవచ్చును. కాని వీరందరి కృషి ఫలితముగా యేర్పడిన స్వతంత్ర భారతములో ప్రజాస్వామిక రాజ్యాంగ వ్యవస్థలో సుశిక్షితమైన రాజకీయ పక్షమును నిర్వహించగల సమర్థుడు శ్రీ కామరాజ్ అనుటలో యెటువంటి సందేహము లేదు. పట్టుదల, నిరంతర కృషి వాస్తవికదృక్పథముతో కూడిన ప్రపంచ జ్ఞానము శ్రీ కామరాజ్‌కు వెన్నతోబెట్టిన విద్యలు. ఇందుకుతోడుగా ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ విశ్వాసమును శ్రీ కామరాజ్ చూరగొనినాడు. శ్రీ కామరాజ్ నాయకత్వమున అఖిల భారత కాంగ్రెసు సుశిక్షితమైన రాజకీయ సంస్థగా బలపడి భారత ప్రజాస్వామిక నిర్వహణలో సరియైన పాత్రను నిర్వహించగలదని విశ్వసించుచున్నాము.

దక్షిణ వియత్నాంలో పరిస్థితి పరిశీలన

సమితిసంఘంలో 7 దేశాలకు సభ్యత్వం

ఐక్యరాజ్యసమితి, అక్టో 12

దక్షిణ వియత్నాం పరిస్థితి పరిశీలనకు ఐక్యరాజ్య సమితి సంఘములో పడుదేశాలకు సభ్యత్వం కలిగిస్తూ సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు నియమించారు అవిఇవి: ఆఫ్‌గనిస్తాన్, బ్రాజిల్, సింహళం, గోస్టారికా, డొహోమీ, మొరాక, నేపాల్.

పారిశ్రామిక సంస్థలకు బంగారం

న్యూఢిల్లీ, అక్టోబరు 12

ఆమోదిత వర్గాలకు చెందిన పారిశ్రామిక సంస్థలు బంగారం కొనుగోలు చేసుకునేందుకు 1963 సెప్టెంబరు-నవంబరు సంవత్సర పాదంలో అనుమతి పత్రాలను అంతకుముందు సంవత్సర పాదపు ప్రాతిపాదికపైనే జారీ చేయాలని బంగారం కంట్రోలు పాలకాధికారి నిర్ణయించారు.

బంగారం కంట్రోలు పాలకాధికారి బొంబాయి కార్యాలయం యీ అనుమతి పత్రాలను జారీ చేస్తుంది. ఆ కార్యాలయానికే దరఖాస్తులు పంపుకోవాలి.

ప్రతి రాష్ట్రంలోనూ మహిళా అధ్యాపకులకు శిక్షణాసంస్థ: జాతీయ సదస్సుసిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబరు 12

ప్రతిరాష్ట్రంలోనూ ఉపాధ్యాయ విద్యాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడానికి నిర్ణయం గైకొనబడినది. భారత ఎలిమెంటరీ ఉపాధ్యాయుల విద్యపై ఇక్కడ జరుగుతున్న జాతీయ సదస్సు నిర్ణయించినది. ఆ తర్వాత వాటిని అఖిలభారత ప్రణాళికలో కలపాలని కూడా నిశ్చయించినది.

ఎలిమెంటరీ ఉపాధ్యాయుల శిక్షణపై స్టడీ గ్రూప్ చేసే సిఫారసులను ఆమోదించి, ఉపాధ్యాయ శిక్షణ సంస్థల స్థాయిని పెంచడానికి ప్రతి రాష్ట్రంలోనూ చర్యలు గైకొనాలనీ నిర్ణయించబడినది.

కొన్ని ప్రాంతాలలో మహిళా అధ్యాపకులకు శిక్షణ గరిపేందుకు సరిపోను సంస్థలులేవనీ ఈ సదస్సు అభిప్రాయపడినది.

ప్రాథమిక పాఠశాలలో మహిళా అధ్యాపకుల నిష్పత్తిని పెంచేందుకు గాను వారికి శిక్షణ గరపడానికి ఎక్కువ సౌకర్యాలు సమాకూర్చాలని పేర్కొన్నది. అందువల్ల ప్రతిజిల్లాలోనూ మహిళా అధ్యాపకులకు శిక్షణ గరపడానికి కనీసం ఒక సంస్థ అయినా ఉండాలనీ ఈ సదస్సు అభిప్రాయపడినది.

తూర్పుపాకిస్తాన్‌లో తుఫానువల్ల 28 మంది మృతి

ఢక్కా, అక్టో 12

గతసోమవారం తూర్పుపాకిస్థాన్‌కు తగిలిన తుఫానువల్ల మొత్తం 28 మంది మరణించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ మోనెమ్‌ఖాన్ ఇక్కడికి 80 మైళ్ల దూరములో గల బారిసాల్‌కు వెళ్ళి తుఫానువల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించారు.

మోర్తాడ్ సమితి ఉపాధ్యాయ ఎన్నికలు

మోర్తాడ్, అక్టో 12

అక్టోబర్ 6 వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోర్తాడ్‌లో శ్రీ రాంచందర్ సింగ్ (నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు) అధ్యక్షతన మోర్తాడ్ సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు జరిగినవి.

బి. మోహన్ రెడ్డి (అధ్యక్షులు), బి. సుబ్రహ్మణ్యంశర్మ (ఉపాధ్యక్షులు) పి. రాజరెడ్డి (కార్యదర్శి), పి. రాజయ్య, (ఉపకార్యదర్శి), కె. ధర్మయ్య (కోశాధికారి, గా యెన్నిక అయినారు.

డిసెంబరులో ఆఫ్గన్ ప్రతినిధి వర్గం రాక

న్యూఢిల్లీ, అక్టో 12

నూతన రాజ్యాంగాన్ని తయారు చేసుకుంటున్న ఆఫ్‌గనిస్తాన్ మన దేశములో రాజ్యాంగాన్నీ పార్లమెంటరీ వ్యవస్థను పరిశీలించే నిమిత్తము ఒక ప్రతినిధి వర్గాన్ని డిసెంబరులో పంపించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీరు ఈవేళ విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

ఆఫ్‌గనిస్తాన్ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు సర్దారు జహీరు ఆ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించగలడట.

అయితే ఆఫ్‌గనిస్తాన్ రాజకుటుంబానికి ఎటువంటి స్థాయి ఉండాలి, వారికి కేవలం ఓటింగ్ హక్కు తప్ప అధికార పదవులకు పోటీ చేసే హక్కు ఇవ్వరాదా అన్న విషయాలపై ఇంకా కచ్చితమైన నిర్ణయం తీసుకోబడలేదట.

అల్జీరియా- మొరాకో సరిహద్దు సంఘర్షణల తీవ్రవాతావరణం

రబత్, అక్టోబరు 12

మొరాకో సరిహద్దులలోకి సైన్యాలను భారీయుద్ధ పరికరాలను చేరవేయడానికి అన్నిరవాణా శకటాలను అల్జీరియా ప్రభుత్వము తన పరం చేసుకోవాలని ఆదేశాన్ని జారీచేసినట్లు మొరాకో వార్తాసంస్థ ఇక్కడ తెలిపింది.

నిన్న ఉభయ దేశాల సరిహద్దులలో రెండు సంఘటనలు జరిగాయట.

అల్జీరియన్‌లు ఫిగిగ్ అను చోట మొరాకో భూభాగములో ప్రవేశించి అనేకమంది మొరాకో రైతుల్ని అరెస్టు చేశారనీ జౌజ్జా అనుచోట సరిహద్దులు దాటిన ఇద్దరు అల్జీరియా అధికారుల్ని మొరాకో పోలీసులు అరెస్టు చేశారనీ కూడా ప్రకటించబడింది.

సరిహద్దుల్లోఏర్పడినయుద్ధ వాతావరణం దృష్ట్యా మొరాకో, అల్జీరియా ప్రజలను అయా దేశాలనుండి తరిమివేస్తున్న సంఘటనలపై ఉభయ ప్రభుత్వాల మంత్రులూ జరుపవలసిన చర్చలు వాయిదాపడినట్లు కూడా తెలుపబడుతున్నది.

మొరాకోలో అవసరపరిస్థితిని ఎదుర్కొనేందుకు సైన్య సమీకరణకు ఉత్తర్వులు జారీఅయ్యాయట.

విద్యార్థులకు దేశముఖ్ ఉద్బోధ

ధర్వార్, అక్టోబరు 12

జాతిని పటిష్టం చేయడంలో భారమైన బాధ్యతలను నిర్వర్తించడానికి సిద్ధగా ఉండాలని విద్యార్థులకు ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు, శ్రీ సి.డి. దేశ్‌ముకు విజ్ఞప్తి చేశారు.

కర్నాటక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో శ్రీదేశ్‌ముకు ఉపన్యసిస్తూ, పైవిధంగా అన్నారు.

విశ్వవిద్యాలయ విద్యారంగంలో సర్వ సత్తాక ప్రతిపత్తి ఉండవలసిన అవశ్యకతను ఆయన పేర్కొన్నారు.

వివిధ శాఖలలో 1900 మంది విద్యార్థులకు పైగా పట్టాలను పొందారు.

పాక సైనికునిచే భారతీయుని కాల్చివేత

కలకత్తా, అక్టో 12

బికారిఅనుగ్రామము సరిహద్దువద్ద తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సభ్యులు ఒక భారతజాతీయుడిని కాల్చివేశారు.

పాకిస్తాన్‌లోని రోగపీడితుడైన తన బంధువును చూచిరావడానికి పాక్ భూభాగంలో ప్రవేశించిన ఒక భారతీయునిపై కాల్పులు సాగించారు.

ఇబ్రాహీంపట్నంలో ఆబోతుల పెంపకం కేంద్రం

300 ఎకరాలు ఇవ్వడానికి భూదాన సమితి వాగ్దానం

ఇబ్రాహింపట్నం, అక్టో 12

అక్టోబరుఆరవ తేదీన ఆంధ్రప్రదేశ్ భూదానసమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, శ్రీబాల్వంత్ శ్రీనివాసరావు ఇక్కడికి వచ్చారు.

భూదాన సమితినుంచి మూడు వందల ఎకరాల భూమిని ఆబోతుల పెంపకం కేంద్రం (బ్రీడింగ్ బుల్ రియరింగ్ సెంటర్ కొరకు పంచాయతి సమితికి ఇవ్వడానికి నిశ్చయించబడినది.

తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీయుతులు బాసానిరాజరెడ్డి, సమితి అధ్యక్షులు అనంతరెడ్డి, మున్సిపాల్టీ అధ్యక్షులు కె. యాదగిరిరెడ్డి, భూదానకంద తిరిగి చూచినారు. చట్ట రీత్యా పై భూమిని పంచాయతి సమితికి ఇవ్వడానికి కన్వీనర్ వాగ్దానము చేశారు.

ఇబ్రాహింపట్నంలో గ్రుడ్డివాండ్ల వ్యవసాయము ఆదర్శ కేంద్రము ఏర్పాటు చేసుకోవడానికి వంద ఎకరాలు భూమి ఇచ్చేందుకు కన్వీనర్ వాగ్దానం చేశారు.

గాంధీజయంతి

అక్టోబరు రెండవతేదీనాడు ఇక్కడ నిర్బంధ ప్రాథమికవిద్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులతో గాంధీజయంతి ఉత్సవం జరిగింది. గ్రామప్రజలు-ముఖ్యంగా- హరిజనులు, మరియు శ్రీఅనంతరెడ్డి, శ్రీ బి. కిష్టారెడ్డి, మరియు శ్రీ కె. యాదగిరిరెడ్డి, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామప్రముఖులతో ఒకఫర్లాంగు రోడ్డు హరిజనవాడలో శ్రమదానం ద్వారా నిర్మింపబడినది. అదేరోజు కుమ్మరివాడలో కొత్తమంచినీటిబావికి ముహూర్తం చేసినారు.

జమ్మూ-కాశ్మీర్ మంత్రిమండలి ప్రమాణస్వీకారం

శ్రీనగరు, అక్టో 12

శ్రీ షమ్సుద్దీన్ నాయకత్వాన గల జమ్మూ-కాశ్మీరు నూతన మంత్రిమండలిచే నేటిఉదయం సదరెరియా సత్ డా॥ కరన్ సింగ్ ప్రమాణస్వీకారము చేయించారు.

లేఖావళి

ప్రవాస ఎం. ఎల్. ఏ. నిజమేనా?

అర్యా!

ఆంధ్రభూమిదినపత్రికది.1-10-68 మంగళవారం 2 పేజీలో ప్రవాస ఎం. యల్. ఏ. అను శీర్షికలో జి. సంగమేశ్వర్ మంత్రి ఆర్యసమాజ్ సదాశివపేటగారు ప్రకటించిన వార్త అందోలు తాలూకాకు సంబంధించిన చౌటకూరు, దేవునూరు, సదాశివపేట, నియోజకవర్గముకు సంబంధించిన గ్రామాల ప్రజలను ఆందోళనపరిచినది. రాజకీయాలు ఎరుగని మంత్రిగారు స్థానికంగా ఏమవుచున్నదో తెలుకోలేక వార్త పత్రికలలో ప్రకటించుటము విచారకరము. ప్రభుత్వనియమానుసారము సదాశివపేట నియోజకవర్గమునకు సంగారెడ్డి తాలూకా రెండు రెవిన్యూ సర్కిల్లు అందోలు తాలూకాల వుండె రెండు రెవిన్యూ సర్కిల్లు కలిపి సదాశివపేట నియోజకవర్గమును నిర్మించిరి. శాసనసభ్యులు శ్రీ రాజనరసింహ్మా ఎన్నికల సందర్భములో సదాశివపేట కాంగ్రెసేతర పక్షాలు ఏ విధముగా సహకరించినది ఓట్ల పట్టిక చూచిన, ప్రవాస యం. యల్. ఏ. సంగతి తేడ పడదా? యీనాడు సదాశివపేటకు రావడము లేదని రెండు దినములు యుండవలెనని విద్యార్థులకు, ఉద్యోగాలకు కష్టము కలుగుచున్నదని వార్త పత్రికలలో ప్రకటించుటము చిత్రాతి చిత్రము గాదా? శ్రీ రాజనరసింహ్మా యం. యల్. ఏ. సదాశివపేట నియోజకగ్రామాలలో కార్యటన చేయుచున్నారు. గ్రామ ప్రజలకు శక్తి వంచన లేకుండ సేవచేయుచున్నారు. అధికార హక్కుగల కాంధ్యతను పంచాయితి సమితికి సమర్పించగా పంచాయితి సమితి జోగిపేటలో స్థాయీసంఘ సభ్యులుగా పంచాయితి సమితి సభ్యులుగా సేవచేయుచున్నారు.

రాజకీయాల దృష్ట్యా బ్రహ్మాండమైన కాంగ్రెసు సంస్థ కార్యక్రమము నడుపుచున్నది. దాని నియమానుసారము గ్రామ మండల కాంగ్రెసు కమిటీలు యున్నవి. వాటిని గురించి మంత్రిగారు తెలుసుకోనట్లు బోధపడుచున్నది. ఎన్నికల సందర్భము విషయము మరిచిపోయి శ్రీ రాజనరసిహ్మా ప్రజలకు సేవకు సిద్ధంగా యున్నారు.

రెండు తాలూకాల కలియక గ్రామాలు యుండుటచే సదాశివపేట నియోజకవర్గమునకుసంబంధించిన గ్రామాలు పార్టీ దృష్ట్యా ప్రజల అవసరాలు తీర్చుట యం. యల్. ఏ. శ్రీ పి. రాంచం॥దారెడ్డి చూచుచున్నట్లు తెల్పినది. యిది వారికార్యక్రమమును బట్టి కాని జి. సింగమేశ్వర్ తమ ప్రకటనలో రాజనరసిహ్మా ఏ పని తెలిపినట్లు తెలిపిన చేయనట్లు తెలుపలేదు. వారు వారంకు రెండు దినములు యుండుటకు కోరినారు. యిది వారితో కోరినారా? స్థానిక పరిస్థితులు గ్రహించినారా? విపరముగ ప్రకటించిన బాగుండును. అంతేగాక శ్రీ జి. సంగమేశ్వర్‌గారు ఏ రాజకీయాలతో సంబంధము యున్నట్లు తెలుపలేదు. శ్రీ రాజనరసింహ్మాగారితో కలిసి మాట్లాడి అనుకూలించని పక్షములో వార్త పత్రికలలో దిగటము సమంజసము. పునః పునః శ్రీ రాజనరసింహ్మా యం. యల్. ఏ. ప్రజలకు సేవచేయుచున్నారని నిరాడంబరముగా తెలుపుచున్నాము. శ్రీ మంత్రి సంగమేశ్వర్ నిష్కామ, నిస్వార్థసేవ తీసుకోగలరని సూచించుచున్నాము. శ్రీ రాజనరసింహ్మా అంగీకరించగలరని ఆశించుచున్నాము.

ఇట్లు

పులుకంటి మల్లారెడ్డి

గ్రామ పంచాయతీ అధ్యక్షుడు.

భారత పార్లమెంటు ప్రథమ దశాబ్దిలో పరిణతి వికాసాలు

[మన పార్లమెంటు ఏర్పడి సుమారు పదేళ్ళు అయ్యింది. ప్రపంచంలో ప్రజాస్వామ్య రంగంలో అతి విస్తృత ప్రాతిపదికపై జరిగిన బ్రహ్మాండమైన ప్రయోగం ఇది. అన్నింటికంటె ఆశ్చర్యకరమైన విషయం ఒకటుంది. ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రజాస్వామ్య పద్ధతిని ఏర్పాటైన ప్రభుత్వాలు క్రమంగా విచ్ఛిన్నం అవుతుంటే భారతదేశంలో ఇటువంటి ప్రభుత్వం క్రమక్రమాభివృద్ధి సాధించి ఇప్పుడు పరిణతి చెందింది. ప్రజాస్వామ్యానికి పెట్టని కోటగా రూపొందింది మన పార్లమెంటు.]

భారతదేశం పార్లమెంటరీ విధానం అవలంబించే ప్రభుత్వం ఎంచుకొన్నది. ఇటువంటి ప్రభుత్వంలో పార్లమెంటు ప్రజల హక్కులను పరిరక్షించే సర్వాధికారాలుగల ఉన్నత స్థాయి సంస్థగా ఉంటుంది. కాని ఇంగ్లండులోని పార్లమెంటు లాగా ప్రతిదీ పార్లమెంటు చేతుల్లో లేదు. మన పార్లమెంటుచేసే శాసనాలను పరిశీలించే అవకాశం మన న్యాయస్థానాలకు ఉన్నది. కాని బ్రిటన్‌లోని పార్లమెంటుచేసే శాసనాలను న్యాయస్థానం కూడా ధిక్కరించే వీలులేదు.

చరిత్ర పరిశీలిస్తే ఇందుకు కారణాలు లభిస్తాయి. ఇంగ్లండు పార్లమెంటు కాలక్రమేణా-నెమ్మది నెమ్మదిగా రాజుపద్ద నుంచి అధికారాలు చేజిక్కించుకొన్నది. కాగా భారతదేశములో ప్రజలు స్వయంగా ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా ఏర్పడిన పార్లమెంటుకు ఈ అధికారాలు ప్రత్యక్షంగా ప్రజలనుంచే సంక్రమించాయి.

రాజ్యసభ

ఒకవంక అన్ని వ్యవహారాలు నిర్వహించేందుకు లోకసభ ఉండగా మళ్ళీ రాజ్యసభ దేనికనే విమర్శ కొంత వచ్చింది. ఏదైనా ఒక విషయంపై రాజ్యసభ లోకసభతో అంగీకారానికి వస్తే-మరింక రాజ్యసభ దేనికనీ, అది కేవలం అనవసరంగా అదనముగా ఏర్పడిన సభ అనీ, అది కనుక లోకసభలో అంగీకారానికి రాకపోతే, రాజ్యసభ ఒక అనవసరపు బెడద అనీ వాదించటం కద్దు.

కాని అనుభవంలో-గత చరిత్రను బట్టిచూస్తే రాజ్యసభకు ఒక నిర్దిష్టమైన, అత్యంత ప్రధానమైన ప్రయోజనం ఉన్న విషయం విదితం కాకమానదు. పరోక్ష ఎన్నికల పద్ధతి మూలముగా సాధారణ ఎన్నికలలో పోటీ చెయ్యడానికి వీలుపడని కొంతమంది అనుభవజ్ఞులకు, ప్రజ్ఞావంతులకు పార్లమెంటులో స్థానం కల్పించడానికి వివిధ రాజకీయ పార్టీలకు అవకాశం కలిగింది.

ఇంతేకాకుండా రాజ్యసభ నిరంతరం ప్రభుత్వవిధానాలను సమీక్షిస్తూ, అవసరమైతే సవరిస్తూ ప్రభుత్వానికి ఎంతో తోడ్పడుతూ ఉంటుంది.

గత పది సంవత్సరాలలో మన పార్లమెంటు ప్రశంసనీయమైన కృషి చేసింది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో ప్రజలదృక్పథం మార్చింది. క్రొత్త అభిప్రాయాలు కలుగచేసి నూతన దృక్పథం ఏర్పడేందుకు తోడ్పడింది.

జరిపించి, ఆ నివేదికను సభ్యులకు అందచేయాలన్న కోరికను మన్నించడం ఇందుకు మరో దృష్టాంతం. చైనాతో మనకు సరిహద్దు సంఘర్షణ ఏర్పడిన సమయములో భారత పార్లమెంటు సభ్యులు చైనావాట్ల కోర్కెధోరణులు ప్రకటించడం పార్లమెంటు గమనించింది.

ఫలితంగా ప్రభుత్వం ప్రజల కోరికలకు అనుగుణముగా కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చెయ్యడం జరిగింది. దేశములో అత్యవసర పరిస్థితి ఏర్పడిన కాలములో మన విదేశ విధానానికీ, మన ప్రజాస్వామ్య వ్యవస్థకూ, సోషలిస్టు పద్ధతి సమాజ వ్యవస్థకూ దెబ్బ తగిలే ప్రమాదం ఏర్పడినప్పుడు మన పార్లమెంటు ప్రశంసాపాత్రంగా చేసిన సేవ నిజంగా చరిత్రాత్మక మయినదే.

చైనాతో వచ్చినయుద్ధంలో కలిగిన తొలి పరాజయాల మూలముగానూ, మన సైనిక సన్నాహాల విషయములో వచ్చిన కొన్ని పుకార్ల మూలము

ప్రొఫెసర్ ఎమ్. డి. మిశ్రా శ్రీ భాను ప్రకాష్

(పార్లమెంటు సభ్యులు)

హిందూ కోడు బిల్లు (హిందూధర్మశాస్త్ర క్రోడీకరణ బిల్లు) వరకట్ననిషేధం బిల్లు శాసనాలలో చెప్పి సాంఘిక రంగంలోనూ, పంచవర్ష ప్రణాళికలను రూపొందించి, వాటిని అమలుపరచడానికి శాసనాలు చెయ్యడం ద్వారానూ, సంపద పై పన్ను ఇంకా ఇతర పన్నులు విధించడం ద్వారానూ ఆర్థిక రంగంలోనూ, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ద్వారానూ, భారతదేశ అఖండ విధానం రూపొందించడం ద్వారానూ రాజకీయ రంగంలోనూ మన పార్లమెంటు మన సర్వదా గర్వించతగ్గ ఘన విజయాలను సాధించి ప్రజల మన్ననలను అందుకొన్నది.

మన పార్లమెంటు సాధించిన మరో ఘన విజయం ఏమంటే దేశంలో సకల వర్గాల ప్రజల మనోభావాలకూ, విశ్వాసాలకూ సరియైన ప్రాతినిధ్యం వహించింది. పెద్ద మెజారిటీగల ఏ ప్రభుత్వమైనా ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేసే అవకాశం లేకపోలేదు. కాని మన పార్లమెంటు అటువంటి అవకాశానికి తావివ్వలేదు.

బంగారం నియంత్రణ ఉత్తరువులో అయితేనేమి, నిర్బంధ డిపాజిట్ పథకంలో అయితేనేమి ప్రభుత్వం ఇటీవల చేసిన సవరణలే ఇందుకు ప్రబల నిదర్శనాలు. నేపాలపరాజయాలపైదర్యాప్తు గానూ చిరాకూ, కోపమచ్చి కొంతమంది సభ్యులు ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించి నప్పటికీ- పార్లమెంటులో వాదోపవాదాలు వచ్చినప్పటికీ మొత్తంమీద చూస్తే మనపార్లమెంటు సభ్యులు యావన్మంది కూడా అపూర్వ సమైక్యత ప్రదర్శించి చైనా దురాక్రమణను ప్రతిఘటించి దురాక్రమణదారులను దేశసరిహద్దుల నుంచి పారదోలాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటుకు ఉండే స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ఎటువంటి ఆటంకం కలుగలేదు. మన పార్లమెంటు సభ్యులు ప్రభుత్వ విధానాలకు సంబంధించిన అన్ని అంశాలనూ క్షుణ్ణముగా చర్చిస్తూనేవచ్చారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థ క్రమంగా బలపడి సుస్థిరం అవుతున్నదనడానికి అదొక్కటి చాలు.

చర్చల స్థాయి

ఇక మనపార్లమెంటు సంప్రదాయాలూ, సభ్యుల వాగ్వివాద పాటవం, పార్లమెంటులో వారు పాటించే మర్యాదలూ వీటికి సంబంధించి, ఒక్క విషయం చెప్పవలసి ఉంది. మన పార్లమెంటులో జరిగేచర్చలు సర్వసాధారణముగా యెంతో ఉన్నతస్థాయిలో ఉంటాయి. సభ్యులు గొప్ప సామర్థ్యం ప్రదర్శిస్తారు.

సభామర్యాద సర్వదా పాటించబడుతూ వచ్చింది. అయితే ఇటీవల కొన్నిపార్లు పార్లమెంటులో చిరాకు కలిగించే సందర్భాలు లేకపోలేదు.

కాని ఆయా సందర్భాలలో కూడా సభ్యులు చివరకు సభాధ్యక్షుని ఆజ్ఞలను శిరసావహించడం జరిగింది. అయితే ఇటువంటిది కేవలం తాత్కాలిక ఘట్టమనుకోవచ్చు. కాలక్రమేణా సభ్యులు ఇంకా యెక్కువమర్యాదలు పాటించగలదనడంలో సందేహం లేదు.

పార్లమెంటులో ప్రతిపక్షాలు

మన పార్లమెంటులో ప్రతిపక్షాల వర్గం చెప్పుకోదగినంత పెద్దదీ కాదు. పోనీ వారందరికీ కలిపి ఒకే రాజకీయ దృక్పథం ఉన్నదా అంటే అదీలేదు. కాని కొం

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారము * 13-10-1963 * హైదరాబాదు

ఆంధ్ర చరిత్ర చతురానన చిలుకూరి వీరభద్రరావు చరిత్ర కృషి

చరిత్ర లేని జాతి అనాగరక జాతి యని పెద్దలు చెప్పుదురు. చరిత్ర లేని జనపదమునకు నాగరిక ప్రపంచములో గణుతిలేదని పాశ్చాత్యుల యభిప్రాయము. అయితే, ఆంధ్ర జాతికి చరిత్ర లేదా? ఆంధ్ర జాతికి గొప్ప చరిత్ర గలదనీ, గొప్ప నాగరికత కలదనీ, గొప్ప ప్రతిభ గలదనీ, గొప్ప సాహిత్యము కలదని యాభైయేండ్లకు పూర్వము ఆంధ్రులకుగానీ, ఆంధ్రేతరులకుగానీ సరిగా తెలియదు. ఆంధ్ర చరిత్ర పరిశోధన విషయమున అపారమైన కృషి సలిపి ఆంధ్రుల కీర్తి వైభవములను గ్రంథరూపమున త్రికాలమానములు చేసి మనకు ఆంధ్ర చరిత్ర విశ్వపెట్టిన ప్రప్రథమ మహనీయుడు, ఆంధ్ర జాతీయాభిమాని శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు.

శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు 1872 లో తణుకు తాలూకా రేలంగి అను గ్రామములో జన్మించిరి. ఆరు నెలల బిడ్డగా ఉన్నప్పుడు చలితుంటలో బడి ప్రాణావశిష్టుడైనాడు. వేళ్ళంటు కొనిపోయినవి. పదేండ్ల వరకును విద్యాభ్యాసము లేదు. పదవయేట పిల్లవానిని రాజమహేంద్రవరము తీసికొనిపోవ్వ కలిసిపోయిన చేతివ్రేళ్ళను శస్త్రచికిత్స చేయించి విడదీయించిరి. ఈ ప్రసిద్ధ చారిత్రక రచయిత చేతికి చిన్నతనాటి పరిశోధన జరిగినది.

శస్త్రచికిత్సవలన చేతివ్రాత యల వడినదిగాన ఆ వ్రాత శస్త్రమువలనే దుర్వాదములను, కంటకమార్గములను పిల్చి ఛేదించు స్వభావము కలదియైనది. స్వభావముచేతనేగాక పేరుచేతను అతడు వీరభద్రుడై వెలిగినాడు.

వీరభద్రరావుగారు ఇంగ్లీషు భాషయందును, సంస్కృతాంధ్రభాషలయందును మంచి ప్రావీణ్యము సంపాదించుకొని, ఉత్సాహముతో కార్యరంగమున దుమికిరి. కందుకూరి వీరేశలింగం పంతులుగారి సాహచర్యము వీరి కత్యంతప్రయోజనకారి అయ్యెను. రచనా విధానము చక్కగా కుదిరెను. దేశోపకారి, ఆంధ్రకేసరి, విబుధరంజని, సత్యవాదిని మొదలగు పత్రికల సంపాదకీయ భారము వహించి, రాజకీయ విషయములు, చరిత్ర విషయములు, సంఘసంస్కరణ విషయములు, నీతి, మత విషయములు చర్చించుచు అమోఘముగ రచనలు సాగించారు.

శ్రీ వీరభద్రరావుగారికి చిన్నతనాటనుండియు దేశచరిత్రమును నందుగల అభిరుచిచేత దానినే అభిమాన విద్యగా అభ్యసించిరి. వీరేశలింగంపంతులుగారి ఆంధ్రకవుల చరిత్ర పఠియించిన పిమ్మట వీరభద్రరావుగారికి ఆంధ్ర దేశ చరిత్ర వృత్తాంతమును రచింపవలయునను సంకల్పము గలిగినది. మొట్టమొదలు వీరభద్రరావు పంతులుగారు ఒక్కొక్క రాజవంశమునైనగాని చిన్న చిన్న గ్రంథములను తయారు చేయుటకు ఉద్దేశించిరి, అయితే భరతఖండములోని ఏదేశ చరిత్రమునైనను వ్రాయుట సులభసాధ్యమేగాని ఆంధ్రదేశము యొక్క రాజుల పూర్వచరిత్రమును వ్రాయుట బహుకష్టసాధ్యము. బహుకష్టసాధ్యమగుటచేతనే పట్టపరీక్షా సిద్ధులైన ఆంగ్లేయ భాషా పండితు లెవ్వరును ఆంధ్రదేశచరిత్ర పొంతకుపోయినవారు కారు.

రాజమహేంద్రవరములో నుండగనే వీరభద్రరావుగారు "జీర్ణకర్ణాటక రాజ్యము" అను విజయనగర సామ్రాజ్య చరితను రచించి గ్రంథరూపమున ప్రకటించిరి. ఇది 1908లో ప్రకటితమైనది. దీనిని రచించుటలో రాబర్టు సూయెల్ గారు వ్రాసిన "ఏఫర్ గాటన్ యంపైర్" అను గ్రంథము ఎక్కువగా తోడ్పడినది. అయినను, ఇంకను ఆంధ్రప్రబంధములను, విదేశీయులు వ్రాసిన ఇంగ్లీషు భాషలోని చరిత్రాంశములను, పరిశోధించి పెక్కు విషయములను చేర్చి కథాకథనమునకు వెన్నెతెచ్చిరి.

ఆంధ్రదేశ చరిత్ర రచనకు రాజమహేంద్రవరము తగిన స్థలముకాదు. అచ్చట చరిత్ర రచనకు ఆవశ్యకమైన సాధన సామాగ్రి లభ్యములు కావు. మద్రాసునందే అట్టి సౌకర్యములు కలవు. కావున ఆంధ్రదేశ చరిత్ర రచనాభిలాషము త్వరపెట్టి ధనాభావమును లక్ష్యముచేయక ఆత్మవిశ్వాసముతో 1909 లో మద్రాసునందు ప్రవేశించిరి.

శ్రీ వీరభద్రరావుగారి విలువను, వారి రచనాపాటవమును, వారి కృషి మహాత్మ్యమును మొట్టమొదట కనిపెట్టిన వారు శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు. లక్ష్మణరావుగారు వీరభద్రరావుగారికి అమితోత్సాహము కలిగించి, వారికి బాసటగా నిలచిరి. 1910 లో ఆంధ్రుల చరిత్ర యొక్క మొదటి భాగము, 1912 లో రెండవ భాగము విజ్ఞానచంద్రికా గ్రంథమాలలో లక్ష్మణరావుగారి సంపాదకత్వమున ప్రకటితములైనవి.

ఆంధ్రులు చరిత్ర మూడవ భాగము 1916లో ప్రకటితమైనది. ఇందు పంట రెడ్ల చరిత్ర వర్ణితమైనది. ఇదియును సుమారు 400 పుటలుగల గ్రంథము.

తరువాత, తరువాత ఆంధ్రుల చరిత్రమును పూర్తిగ పది సంపుటములలో విరచించవలెనని వీరభద్రరావు గారికి ఆలోచన కలిగినది. దానినొక ప్రణాళిక సిద్ధముచేసినారు. ఆప్రణాళికప్రకారము 5వ సంపుటము కాకతీయాంధ్ర రాజయుగమునకు సంబంధించినది. అందుచే ఆంధ్రుల చరిత్ర 5 వ సంపుటముగా కాకతీయాంధ్ర రాజయుగ చరిత్రమును 1936 లో ప్రకటించినారు.

ఇందు అనేక నూతనాంశములు చేర్చి గ్రంథమును విపులము చేయుటయేగాక, కాకతీయ సంచికాది నవీన గ్రంథములందు వెలువరించిన విపరీత నిర్ణయములను శాసనాధారములతో ఖండించియున్నారు. 10 సంపుటముల ప్రణాళిక 5 వ సంపుటముతోనే ఆగిపోయినది. వీరభద్రరావుగారు నలభై సంవత్సరాలు ఆంధ్రచరిత్ర కృషిలో సతమతమయి, బహుకష్టము పాలయి 1939లో కీర్తి శేషులయినారు.

తిమ్మరుసు, తిక్కన సోమయాజి, శ్రీనాథకవి, అళియరామరాయల జీవితములు విపులముగా వారి పుస్తకముల రూపమున ప్రకటించినారు. "ఆంధ్ర మహనీయులు" అను గ్రంథమునందు విశ్వనాథనాయకుడు, తిరుమల దేవరాయలు, శ్రీరంగదేవరాయలు వెలుగోటి యాచమనాయడు మొదలగువారి జీవితవిశేషములు వర్ణింపబడినవి. కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవితము కూడ రచించినారు. ఇవన్నియు ఆంధ్రచరిత్ర శకలములే-వివులీకరింపబడినవి.

ఆంధ్రుల విషయమున చరిత్రలు, జీవితములు రచించుటతో తృప్తినొందక కర్ణసామ్రాజ్యము, నాయకురాలి దర్పణము అను రెండు చారిత్రక నవలలనుగూడ రచించినారు. కర్ణసామ్రాజ్యమునందు శాతకర్ణుల నాటి రాజకీయ, సాంఘిక, సంస్కృతి విశేషములను వర్ణించినారు. "నాయకురాలి దర్పణ"నందు ఆకాలమున పల్నాటి వీరుల పరాక్రమములు, ధర్మనిష్ఠలు, ఆచారాలు, శైవ,వైష్ణవ సంప్రదాయకుల తగవులాటలు చక్కగా వర్ణింపబడినవి. అద్భుతమైన కథా సంవిధానములు కలవి.

వీరభద్రరావుగారి 'ఆంధ్రులచరిత్ర' అనగా కేవలము ఆంధ్ర దేశమును పాలించిన రాజవంశముల చరిత్ర కాదు. ఆంధ్రప్రజల రాజకీయ, ఆర్థిక, సాంఘిక మతాది విషయములు వర్ణింపబడిన గ్రంథము. ఈ గ్రంథములయందు గ్రంథకర్త వీరభద్రరావు గారి చారిత్రక పరిజ్ఞానము, సునిశిత విమర్శనా నైపుణ్యము, రమ్యరచనా చమత్కృతి విస్పష్టమగుచున్నది. వీరి యోగ్యతను గుర్తించి 1928 లో నంద్యాలలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమైన ఆంధ్ర మహాసభలో చిలుకూరి వీరభద్రరావు పంతులు గారికి "ఆంధ్ర చరిత్ర చతురానన" బిరుద మొసంగబడినది.

చరిత్రగ్రంథములు, సాహిత్యగ్రంథములలోనిముడునాయనునొకమీమాంసకలదు. అన్ని చరిత్రములు చేరదగవుగాని కొన్ని భాషా శైలి విశేషములనుబట్టి సాహిత్య గ్రంథములలోచేరగును అని విజ్ఞులు నిర్ణయించినారు. ఆ కొలతబద్ద ననుసరించి చూచినచో వీరభద్రరావుగారి చరిత్రగ్రంథములు సాహిత్య పటిమా విశేషములు గల గ్రంథములుగా పరిగణింపనగును.

రావుసాహెబు హెచ్.కృష్ణశాస్త్రి గారు చెన్నపురి రాజధానిలో దొరతనము వారి శాసన పరిశోధకులు ఆంధ్రుల చరితను ఇదిని వీరభద్రరావుగారి చక్కని శైలిని యథార్థ కథనమును, విశేషపరిశ్రమతోడి పరిశోధనమును మెచ్చుకొని యున్నారు.

"వీరిది మనోహరమైనశైలి. చదువజదువ పాఠకుల అభిలాష అతిశయమగుచుండును. వాదములను నడపుటయందు వీరిది అందెవేసినచేయి. వివాదగ్రస్తమైన విషయములను చర్చించు సమయములందు వీరి భాషకు నూతన గుణము అలవడును. అమ్ముపోటువలెను శూలఘాత విధమునను కత్తివ్రేటు తెరగునను నొప్పింపగలదు. పాముపలె బుసకొట్టును. పులివలె చీరివేయును.

అని ఘనచరితకారులగు డాక్టరు నేలటూరి వేంకటరమణయ్యగారు వీరభద్రరావుగారి రచనావటిమను వర్ణించియున్నారు.

ఆధునిక ఆంధ్ర చరితకారులగు విజ్ఞులకందరకు చిలుకూరి వీరభద్రరావుగారు మూల పురుషులు మార్గదర్శకులు.

పండిత శ్రీ ఆదిరాజు వీరభద్రరావు

ఆంధ్రుల చరితముయొక్క 1, 2, భాగములు నా చేతిమీదుగా ముద్రించు భాగ్యము నాకు కలిగినది. అప్పుడు నేను మద్రాసునందు విజ్ఞానచంద్రికలో పనిచేయుచుంటిని. అందుచే ఈ చరిత్ర గ్రంథముల రచనలందు లక్ష్మణరావుగారు, వీరభద్రరావుగారు చేయుచుండిన చర్చలను వినుచుండెడువాడను.

రచనా విధానమునందును, విషయ నిర్ణయమునందును, సందిగ్ధ విషయములను విడగొట్టుటయందును లక్ష్మణరావుగారు, వీరభద్రరావుగారికి మిక్కిలిగ తోడ్పడుచుండిరి. లక్ష్మణరావుగారు "హిందూదేశ కథా సంగ్రహ" మను పేరుతో గ్రంథములు రచించినందున "ఆంధ్రదేశ కథాసంగ్రహము" అని తన గ్రంథమునకు నామకరణము చేసిరి. లక్ష్మణరావుగారా పేరును ఆక్షేపించిరి.

అట్లుండినచో ఆంధ్రదేశమునకు వెలుపలనుండు ఆంధ్రులను గూర్చిన ప్రసక్తి ఈ గ్రంథమునందుండజాలదని వాదించిరి. గ్రంథముయొక్క లోపలి పుటలలో ఆంధ్రదేశ కథాసంగ్రహమని యున్నను లక్ష్మణరావు గారి అభిప్రాయ సమంజసత్వమును గ్రహించి అట్టమీద "ఆంధ్రులచరితము"అనియే వీరభద్రరావుగారు ముద్రింపించినారు. లక్ష్మణరావుగారు చరిత్ర విషయములందే గాక మద్రాసు నగరమునందు వీరభద్రరావుగారు సుఖముగా జీవించుటకనుకూలముగా ధన సహాయము చేసినారు; చేయించినారు.

ఆంధ్రులచరిత్ర మొదటి భాగము 3000 ప్రతుల ముద్రణాదులకు తగిలెడి ధనమును మునగాల రాజానాయని వేంకటరంగారావు బహద్దరుగారు గుప్తముగా దానముచేసినారు. లక్ష్మణరావుగారున్ను వెలవెలకు కొంతధనము గుప్తముగా సహాయము చేయుచుండెడివారు. విజ్ఞానచంద్రికా గ్రంథమాలవారు ఈ మూడువేల ప్రతులను చందాదారులకు పంపి, వాటి వెల మొత్తమును వీరభద్రరావుగారికోసం గిరి. ఇట్లు లక్ష్మణరావు గారి సలహా సహాయములు లేకుండినచో ఆంధ్రులకీ చరిత్రలు చదువు భాగ్యము లభిచకపోవునేమో!

చరిత్ర గ్రంథ రచనమునందు వీరభద్రరావుగారి దినచర్య ఈక్రింది విధానముగా నుండును. వారు ఉదయముననేలేచి పుస్తకములను, వ్రాత ప్రతులను చదువుటకు ప్రారంభించెదరు. వారింట్లో కుర్చీలు, బల్లలు లేవు. నేల మీద చాపో, జంపుఖానో పరచుకొని గోడకానుకొని కూర్చుండెడివారు. వారి యెదుట అర్ధచంద్రాకారమున గ్రంథములు, నోటుపుస్తకాలు, వ్రాతప్రతులు, శాసనములు ఉండేవి. తమకు కావలిసినదానిని తీసికొని బిగ్గరగా చదువుచుండేవారు. చదువుచున్న విషయమునుబట్టి ముఖములో మార్పులు కలుగుచుండును. చేష్టలుకూడా వివిధములుగా నుండును.

ఒక్కొక్కసారి బిగ్గరగా ధ్వని చేయుచూ నవ్వుచుండేవారు. భోజనానంతరము "క్యాన్సిమేరా" లైబరీకి, ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునకువెళ్ళి పరిశోధనలుగావించి సాయంకాలము ఇంటికి వచ్చెడివారు. రాత్రివేళ రచనకుపూనుకొనేవారు. ఎంతటి నిర్విరామమైనకృషి యో చూచితిరా! వారి ఉత్కంఠ యట్టిది.

ఆంధ్రులకు సంబంధించిన రెండువేల యేనూరు సంవత్సరముల చరితమును సవిస్తరముగా వాయులకు వీరభద్రరావుగారు ఉద్యమించినారు. మొదటి భాగము నందు "ఐతరేయబ్రాహ్మణము" మొదలుకొని క్రీ. శ. 1100 వరకు కథనము కలదు.

పాచీనాంధ్ర దేశము, ఆంధ్రవంశము, పల్లవవంశము, చాళుక్యవంశము, వెలనాటి చోడులు, ఆంధ్రజ్ఞానముదయించి ఆంధ్రోద్యమ రూపమును దాల్చి మేల్కొన్న ఆత్మలను స్వేచ్ఛావిహారమునకు పోనీయక అరికట్టగలిగినది.

ఆంధ్రుల చరిత్ర మూడవ భాగము 1916లో ప్రకటితమైనది. ఇందు పంట రెడ్ల చరిత్ర వర్ణితమైనది. ఇదియును సుమారు 400 పుటలుగల గ్రంథము.

తరువాత, తరువాత ఆంధ్రుల చరిత్రమును పూర్తిగ పది సంపుటములలో విరచించవలెనని వీరభద్రరావు గారికి ఆలోచన కలిగినది. దానినొక ప్రణాళిక సిద్ధముచేసినారు. ఆప్రణాళికప్రకారము 5వ సంపుటము కాకతీయాంధ్ర రాజయుగమునకు సంబంధించినది. అందుచే ఆంధ్రుల చరిత్ర 5 వ సంపుటముగా కాకతీయాంధ్ర రాజయుగ చరితమును 1936 లో ప్రకటించినారు.

ఇందు అనేక నూతనాంశములు చేర్చి గ్రంథమును విపులము చేయుటయేగాక, కాకతీయ సంచికాది నవీన గ్రంథములందు వెలువరించిన విపరీత నిర్ణయములను శాసనాధారములతో ఖండించియున్నారు. 10 సంపుటముల ప్రణాళిక 5 వ సంపుటముతోనే ఆగిపోయినది. వీరభద్రరావుగారు నలభై సంవత్సరాలు ఆంధ్రచరిత్ర కృషిలో సతమతమయి, బహుకష్టము పాలయి 1939లో కీర్తి శేషులయినారు.

తిమ్మరుసు, తిక్కన సోమయాజి, శ్రీనాథకవి, అళియరామరాయల జీవితములు విపులముగా వాని పుస్తకముల రూపమున ప్రకటించినారు. "ఆంధ్ర మహనీయులు"అను గ్రంథమునందు విశ్వనాథనాయకుడు, తిరుమల దేవరాయలు, శ్రీరంగదేవరాయలు వెలుగోటి యాచమనాయడు మొదలగువారి జీవితవిశేషములు వర్ణింపబడినవి. కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవితము కూడ రచించినారు. ఇవన్నియు ఆంధ్రచరిత్ర శకలములే-వివులీకరింపబడినవి.

ఆంధ్రుల విషయమున చరిత్రలు, జీవితములు రచించుటతో తృప్తినొందక కర్ణసామ్రాజ్యము, నాయకురాలి దర్పణము అను రెండు చారిత్రక నవలలనుగూడ రచించినారు. కర్ణసామ్రాజ్యమునందు శాతకర్ణుల నాటి రాజకీయ, సాంఘిక, సంస్కృతి విశేషములను వర్ణించినారు. "నాయకురాలి దర్పణ"నందు ఆకాలమున పల్నాటి వీరుల పరాక్రమములు, ధర్మనిష్ఠలు, ఆచారాలు, శైవ,వైష్ణవ సంప్రదాయకుల తగవులాటలు చక్కగా వర్ణింపబడినవి. అద్భుతమైన కథా సంవిధానములు కలవి.

వీరభద్రరావుగారి 'ఆంధ్రులచరిత్ర' అనగా కేవలము ఆంధ్ర దేశమును పాలించిన రాజవంశముల చరిత్ర కాదు. ఆంధ్రప్రజల రాజకీయ, ఆర్థిక, సాంఘిక మతాది విషయములు వర్ణింపబడిన గ్రంథము. ఈ గ్రంథములయందు గ్రంథకర్త వీరభద్రరావు గారి చారిత్రక పరిజ్ఞానము, సునిశిత విమర్శనా నైపుణ్యము, రమ్యరచనా చమత్కృతి విస్పష్టమగుచున్నది. వీరి యోగ్యతను గుర్తించి 1928 లో నంద్యాలలో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారి అధ్యక్షతను సమావేశమైన ఆంధ్ర మహాసభలో చిలుకూరి వీరభద్రరావు పంతులు గారికి "ఆంధ్ర చరిత్ర చతురానన" బిరుద మొసంగబడినది.

చరిత్రగ్రంథములు, సాహిత్యగ్రంథములలోనిముడునాయనునొకమీమాంసకలదు. అన్ని చరిత్రములు చేరదగవుగాని కొన్ని భాషా శైలి విశేషములనుబట్టి సాహిత్య గ్రంథములలోచేరగును అని విజ్ఞులు నిర్ణయించినారు. ఆ కొలతబద్ద ననుసరించి చూచినచో వీరభద్రరావుగారి చరిత్రగ్రంథములు సాహిత్య పటిమా విశేషములు గల గ్రంథములుగా పరిగణింపనగును.

రావుసాహెబు హెచ్.కృష్ణశాస్త్రి గారు చెన్నపురి రాజధానిలో దొరతనము వారి శాసన పరిశోధకులు

సీరియల్ నవల

మనుషులు - మనసులు

శ్రీమతి మునుపల్లె సరోజినీదేవి

(క్రితం ఆదివారం తరువాయి)

"పట్టుకోమంటే నవ్వుతారేం?" సిస్టర్ విసుక్కుంది.

"మాసేతకాలేదమ్మా" అప్పుడే బళ్ళు సవరించుకుంటున్న గౌరమ్మ మెల్లగా అంది.

"అంతేనా? పస! విగ్రహపుష్టి నైవేద్యనష్టి."

మేల్ దాయీలు గలగల నవ్వేరు.

"ఏందే గౌరీ, ఇంతేనా నీబలం" అంటూ.

"మరే, పొపం మొగోళ్లు వచ్చేరు. రండి సూర్దుర్గాని."

"ఈరయ్యా నీవో చెయ్యిపట్టుకో, రోశయ్యా నీవో చెయ్యి పట్టుకో" అంటూ సిస్టర్ సూదిమందు ఎక్కించబోయింది.

ఈరయ్యా, రోశయ్యా ముందుకి వచ్చేరు. ఇదోలెక్కామాకు" అన్నంత ధీమా చూపేరు.

"ఎవుడ్రా ఆడు చెయ్యి తియ్యి, నాక్కోపం వచ్చిందంటే దవడ పగులుద్ది" బిక్కవిరుపు విరిచింది. అంతే. ఈరయ్యా ఈ వైపూ, రోశయ్య ఆ వైపూ ఉన్న గోడలికి ఢీ కొట్టారు.

ముత్తమ్మ, గౌరమ్మ గొల్లుమన్నారు. ఈ తమాషా చూడటానికి పేషెంట్లంతా లేచారు. నడవగలిగిన వారంతా గుమిగూడేరు.

"గెటవుట్. దేనికి క్రా ఆలా మూగేరు పదండి" సిస్టర్ హూంకరించింది.

"ఇదుగో, ఇలా చేశారంటె పోలీసుల్ని పిలుపిస్తాను. తిన్నగా ఉడి ఇంజక్షను తీసుకో" సిస్టర్ బెదిరించబోయింది.

"ఎవడో పోలిసోడు రమ్మను. అడి అంతు కనుక్కుంటా" పకపక నవ్వింది ఆ పేషెంటు.

సిస్టర్ ముఖం పాలిపోయింది. ఓటమిని ఎలా అంగీకరించటం? అది యింత పట్లిగ్గానా?

ప్ప్!!

మరోసారి ఇంజక్షన్ యివ్వటానికి ప్రయత్నించబోయింది. చెయ్యి ఒక్కసారి మెలిబెట్టింది ఆ పేషెంటు.

"బాబో, చస్తినో" అంటూ ముని పంట పెదవులు కొరుకుతూ అవతలికి నడిచింది సిస్టర్.

అందరూ ఒక్కసారి గొల్లున నవ్వేరు.

అత్తమీదికోపం దుత్తమీద చూపినట్లుగా సిస్టర్ చుట్టూ చేరిన పేషెంట్ల మీదికి విరుచుకుపడింది.

"వెళ్ళండి అంతా, దేనికిక్కడా? ఇదేం తమాషాయా? గారడేయా?" అంటూ కసిరికొట్టింది.

అంతే! అందరూ ఎవరి బెడ్ మీదికి శారు చేరారు.

సావిత్రి కౌసల్య మంచందగ్గరే నిలబడింది.

"అందరూ పడుకోండి" అంటూ ఆర్డర్ జారీచేసి వెళ్ళిపోయింది సిస్టర్ అవమానభారంతో సగం చచ్చి.

తెల్లజారబోతూఉంది.. హాస్పిటల్ దగ్గర చెట్లమీద కాకులు రోదచేస్తున్నాయి. మసక చీకటిగా ఉంది!

అప్పటికే ఆపరేషన్‌కి పేషెంట్లని సిద్ధంచేస్తున్నారు.

"కౌసల్య మొదటిదేకేసు. ఆపరేషన్ ఎలా అవుతుందోనో?

కౌసల్య గుండెలో టకటక కొట్టుకున్నాయి.

ఒకప్రక్క మరణించాలనీ వుంది. మరోప్రక్క జీవించాలనీ ఉన్నది.

పోనీ-ప్రాణం పోతే ఈ బాధలు తప్పుతాయి!

ఎందుకు చావాలి! తన బిడ్డకోసం బ్రతకవద్దూ? ఒకవేళ తన బిడ్డ బ్రతికి తను చనిపోతే ఎవరు సాకుతారు?

అమ్మో! ఎవరు సాకుతారు? ఎవరికేమవసరం? మాధవి సాకుతుందా? ఉహూ! అసలే అనుమానపు మనిషి! ఎవరేమిచెప్తే అలా నమ్ముతుంది! అలాంటి మాధవి సాకుతుందా?

పోనీ, సావిత్రి? ఏమో! సుమిత్ర పడనిస్తుందా? అమ్మా పెట్టాపెట్టదు అడుక్కుతినానివ్వదు. సుమిత్ర తను ఒకరికి సాయంచెయ్యనూలేదు. ఒకరు చూస్తే చూస్తూ ఊరుకోనూలేదు!

ఎలా మరి? తను బ్రతకదేమో! ఎందుకు బ్రతకదూ? పాపిచిరాయువూ అని చెట్టంత భర్తను మ్రింగి యింత వరకూ ప్రతికలేదూ? కాలంవస్తే అందరూ చనిపోతారు! అంతవరకూ బ్రతకక్కతప్పదుగా? తనకింకా యీ భూమిమీద గింజలున్నాయేమో!

కౌసల్య మనస్సు పరిపరి విధాల పోతున్నది! గుండెలో దడదడ కొట్టుకుంటున్నాయి! ఆ శబ్దం తనకే స్పష్టముగా వినిపిస్తున్నది!

రెండు జడలు వేశారు! వెనక్కి కట్టారు! కాళ్ళకి మేజోళ్ళలాంటి బట్టలు తొడిగేరు! ఒంటిన తెల్లటి బట్టలు చుట్టేరు! శరీరానికిచేసే సంస్కారాల్లా అనిపించింది కౌసల్యకి!

"అక్కా, నేను బ్రతక్కపోతే, పుట్టే పాపని చూస్తారుకదూ?" కౌసల్య కంఠం వణిపింది!

"ఛా! అవేం మాటలు? ఎందుకు బ్రతకవు? రోజుకెంత మందికి ఆపరేషన్ చెయ్యటంలేదూ?" అంటూ ధైర్యం చెప్పలోయింది సావిత్రి. కానీ మనస్సులో ఏదో కెలికినట్లు, బరువు పెట్టినట్లుగా ఉంది!

కౌసల్యని ట్రాలీమీద పడుకొబెట్టి ఇద్దరు దాయీలు నెట్టుకుపోయినారు. కూడా సావిత్రి నడుస్తోంది!

"లోపలికి రావద్దూ! ఇక్కడ్నే ఉండు" అంటూ సావిత్రిని గుమ్మంలోనే ఆపేశారు.

కౌసల్య కండ్లకు గంతలు కట్టేరు! మత్తు ఇంజక్షను ఇచ్చేరు. కౌసల్యకి మత్తుగా ఉంది! కళ్ళు మూతలు పడిపోయాయి!

ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకుపోయారు! ఏవో పాదాల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి! ఎక్కడో కోస్తున్నట్లు ఏమేవో కత్తిరిస్తున్నట్లు శబ్దాలు వినిపిస్తున్నాయి! అది కలో, నిజమో తెలియలేదు! చేతికేదో సూది గ్రుచ్చినట్లున్నారు!

ఇంతలో కేవుమన్న కేక! పసిపిల్లో, పిల్లవాడిదో అయిఉండాలి! కౌసల్యకి అంతా కలలాగా అనిపించింది!

అంతే ఆపరేషన్ అయిపోయిందన్న మాట! పాప పైటపడింది!

ఇంకతనేఉంది! కుట్టేస్తారుకాబోలు! ఎలా ఉంటుందో! అబ్బ! చూడటానికి అసహ్యం వెయ్యదూ? గొడ్లనికోసినట్లు ఎలా కొయ్యగల్గుతారో? వాళ్ళకి భయం వెయ్యదూ?

కుట్లు వెయ్యటం అయిపోయిందికాబోలు! ఆపరేషన్ టేబిల్ మీద ట్రాలీమీదికి మార్చేరు! కౌసల్యకంతా లీలగా తెలుస్తున్నది! తీసుకొచ్చి బెడ్ మీద పడుకోబెట్టారు! గ్లూకోజునీళ్ళు ఎక్కిస్తున్నారు!

కౌసల్య కళ్ళు తెరిచింది!

కౌసల్య ప్రక్కలో బాబు! చిన్న చొక్కా తొడుక్కొని కళ్ళు మూస్తూ తెరుస్తూ బుల్లి బుల్లి పాదాలతో తంతూ ఉన్నాడు!

కౌసల్య కనులనిండా కరుణ, ప్రేమ తొణికిసలాడింది! సావిత్రి బాబుని చేతుల్లోకి తీసుకొని ఒంటికి ఆముదం పట్టించి సిస్టర్‌ని అడిగి గ్లూకోజునీళ్ళు తెచ్చి చెంచాతో గొంతు తడిపింది. పిల్లవాడు కళ్లు మూసుకొని కౌసల్య ప్రక్కన కనకపు సింహాసనం మీద అధిష్ఠించిన మహారాజులాగ నిశ్చింతగా నిద్రపోతున్నాడు! కౌసల్యకి మత్తు పూర్తిగా వదిలింది! గ్లూకోజు ఎక్కించటం ఆపేశారు.

కౌసల్యని ప్రక్కత్రిప్పి పడుకోబెట్టింది దాయీ, కుట్లు చురుక్కుమంటూ-సూదులు పొడిచినట్లు బాధ పెడుతున్నాయి! కానీచేసేదేమున్నది?

ఎవరికి యే జన్మలో బాధకలిగించానో అంటూ కౌసల్య బాధపడింది! మరిచిపోవటానికిగాను భగవంతుడు తనకో ఫలాన్ని ప్రసాదించాడు!

కౌసల్య నిండుగా నవ్వుకుంది! నేటికి కౌసల్య పెదవులపై దరహాసం తిరిగి నాట్యం చేసింది! సావిత్రి మనస్సు తేలికపడింది!

మోహన్ అప్పుడే ప్లాస్టూ, డబల్ రోజెట్టెతో ప్రత్యక్షమైనాడు!

"వదినా" అంటూ దగ్గిరకొచ్చేడు!

కౌసల్య చిరునవ్వు నవ్వింది.

"బాబుఏడి?" అన్నాడు మోహన్.

"ఇదుగో మోహన్. బాబూ బాబాయి వచ్చాడు చూడవోయ్" అన్నది సావిత్రి పిల్లవాడ్ని అందిస్తూ!

"అంతా అన్నయ్య పోలికేవదినా" అన్నాడు మోహన్ ముద్దు పెట్టుకుంటూ.

కౌసల్య గుండెలమీద బరువుదింపినట్లయింది!

కౌసల్య కులాసాగా కబుర్లు చెప్పేదేకాని అవిటితనం ఒకటి అంటిపెట్టుకొని ఉన్నది.

ఆ విషయం మరిచేపోయాను!

సావిత్రి కౌసల్యతో "ఇటు తిరుగు కౌసల్యా! మరిది వచ్చాడు" అన్నది.

"తిరగిలేనక్కా!!" అన్నది కౌసల్య మ్లానవదనంతో. పెదవులపైని దరహాస చంద్రికలు మబ్బు తెరల వెనక దాక్కున్నాయి!

"ఏమైందమ్మా?" సావిత్రి అడిగింది!

"అది నా దురదృష్ట అక్కా! ఈ కుట్ల బాధలొకటి! రెండోది నా కాళ్లు నా స్వాధీనంలోలేవు" పొడిగా నవ్వింది కౌసల్య!

"ఆ? కాళ్ళు స్వాధీనంలోలేవూ? అదెప్పటినుంచి?" సావిత్రి ఆశ్చర్యంతో అడిగింది.

"చాల రోజుల నుంచి. జ్వరంలో నాకాళ్ళు, నడుమూ స్వాధీనం తప్పాయి అందుకే ఈ ఆపరేషన్" నిట్టూర్చింది కౌసల్య!

"ఆ విషయం నాకింకా తెలీదుచెల్లీ. ఎంత దురదృష్టవంతురాలివి?" నిట్టూర్చింది సావిత్రి.

అవునక్కా! భగవంతుడు నా నుదుట ఇలా వ్రాశాడు! చెట్టెంత మనిషి పోయారు! కాలూ, నడుమూ స్వాధీనంతప్పాయి! ఈ బ్రతుకెందుకో అర్థంకాదు! ఈ పనివాడ్ని నా కడుపున పడేసి భగవంతుడు వాడికి కూడా అన్యాయం చేశాడు! వాడూ దురదృష్టవంతుడే" పేలవంగా నవ్వింది కౌసల్య!

"అలా అనకు చెల్లీ! ఎవరి భవిష్యత్తు ఎవరు చూచేరు? వాడు అదృష్టవంతుడై నీ బాధల్ని గట్టెకించవచ్చు. విధివిలాసం ఎలాఉంటే అలా జరుగుతుంది" సావిత్రి ఓదార్పు ప్రయత్నించింది.

"వదినా! నీవు అలా అనటం బాగాలేదు! దురదృష్టవశాత్తూ అన్నయ్య పోయాడు! నిజమే! నేను కాదనను! కానీ నేనింకా బ్రతికే ఉన్నాను! అన్నయ్య నాకు చేసిన మేలు యీ జన్మలో మరిచిపోలేను! నీ బాబును నా బాబుగా పెంచుతాను" మోహన్ జవాబిచ్చాడు!

"ఏమో బాబూ! ఎలా పెంచుతావో" అన్నది కౌసల్య నిస్పృహతో.

"ఒదినా! పెద్ద వదిన నిన్ను రమ్మన్నది! పిల్లలు నానా అల్లరీ చేస్తున్నారు భరించలేను అన్నది" అన్నాడు మోహన్!

"అలాగా? అక్కా నీవు యింటికి వెళ్ళు? పిల్లల్ని చూచుకో! నా అదృష్టం ఎలాఉంటే అలా చేస్తాను"అన్నది కౌసల్య నిట్టూర్చి.

"ఆ! వాళ్ళేఉంటారులే! నాలుగు రోజుల పాటు ఉంటాను" అన్నది సావిత్రి.

"ఉహూ! నీ విక్కడఉంటే నన్ను చంపుకుతిన్నట్లే! ఇంటికి వెళ్ళక్కా! నాకోసం నీవు పిల్లల్ని బాధపెట్టటం బాగాలేదు! నేను పుట్టుకతోనే దౌర్భాగ్యాన్ని వెంట తెచ్చుకున్నాను. నా నీడనఉన్న వారికికూడా అదే అబ్బుతుంది. దయచేసి నామాట మన్నించు" కౌసల్య కళ్ళవెంట నీళ్ళుకారాయి.

"ఛీ! ఛీ! పిచ్చిపిల్లా! అవే మాటలు నేనుంటాగా! నీకెందుకు?" అన్నది సావిత్రి.

కానీ కౌసల్య అంగీకరించలేదు!

సావిత్రి వెళ్లటానికి ఎట్టకేలకు ఒప్పుకున్నది!

అయితే చంటివాడి సంగతేమిటి? ఎవరు చూస్తారు? కౌసల్య స్వయంగా అటునుంచి యిటు పొర్లలేదు. పాలివ్వటం, బట్టలు మార్చటం ఎలా? హాస్పిటల్ దాయీలు ఇవన్నీచేస్తారా? ఏదైనా ఇస్తే చేస్తారు? కానీ తనవద్ద ఏమీలేదే!

"బాబు నేంచేస్తావు బాబూ" అన్నది కౌసల్య!

"నేను తీసుకుపోతాను" అన్నాడు మోహన్.

"పాలూ" అన్నది కౌసల్య సగం సిగ్గుతో.

"కొని పోస్తా

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

13-10-1963ఆదివారమునుంచి 19-10-1963 శనివారమువరకు

గ్రహగతి: మిథునములో రాహువు-కన్యలో బుధుడు 17 వరకు రవి-తులలో శుక్రుడు 17 నుంచి రవి 16వరకు కుజుడు-వృశ్చికములో 16 నుంచి కుజుడు-ధనుస్సులోకేతువు-మకరములో శని-మీనములో గురుడు-సింహ, కన్యా, తులలయందు చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈ వారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తి యుండగలదు. కాని వైరము, కలహము, క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన కలహము 16 నుంచి భీతి 17 వరకు శత్రు నాశము 17 నుంచి ఆనారోగ్యము. 18, 14 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూమంచివే.అశ్విని-17వరకు ఆకస్మిక ధన వ్యయము 18 నుంచి సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి. 14 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ 19 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్ర గోష్ఠి వినోదక్రీడాసక్తి భరణి-17వరకు కించిద్ధనలాభము 18 నుంచి మిత్రజన సల్లాపము. 15 ఇష్టమిత్రి గోష్ఠి వినోద క్రీడాసక్తి. భరణి-17 వరకు కించిద్ధన లాభము 17నుంచి మిత్రజనసల్లాపము. 15 ఇష్టమిత్ర గోష్ఠి స్వకార్యానుకూల్యము 19 బంధు దర్శనము ధన లాభము. కృత్తిక-18 వరకు యత్నీకృత కార్యాలస్యము 18 నుంచి ఆకస్మిక ధనవ్యయము. 15 బంధు దర్శనము కృషివిషయమై ఆలోచన.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని కలహము, క్లేశము, దరిద్రదశ, హాని, కుటుంబ అరిష్టము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన లాభము 16 నుంచి ఇనుమడించిన కలహము 17 వరకు చిత్తచాంచల్యము 17 నుంచి శత్రు నాశము. 18, 19 తేదీలు మంచివి. రోహిణి-17 వరకు క్రయ విక్రయ మూలక ధన లాభము 18 నుంచి ఆత్మబంధు వైషమ్యము. 16 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినపని చెడుట మృగశిర-17 వరకు నూతన వ్యాపార ప్రయత్నము 18 నుంచి ప్రాణమిత్ర వైషమ్యము. 16 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. శుభ ప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించిన భీతి, ధననష్టము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16వరకు వైకల్యము 16 నుంచి లాభము 17 వరకు లాఘవము 17 నుంచి చిత్తచాంచల్యము. 13,14 తేదీలుమంచివి. ఆర్ద్ర-17వరకు యత్న కార్య దీక్ష 18నుంచి ధనవిషయమై ప్రయత్నము 17 ఇష్టమిత్రిగోష్ఠి శరీరశ్రమ. పునర్వసు-17 వరకు వ్యాపారాదిఉద్యోగ మూలక ధన లాభము 18 నుంచి నూతన వ్యాపార ప్రయత్నము. 13 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 17 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. శుభప్రదమైనకాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతాప శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని హాని, విడువనివ్యయము, దండుగలు సంప్రాప్తమవుతవి. 16 వరకు శత్రుభీతి 16 నుంచి వైకల్యము 17 వరకు సంపద 17 నుంచి లాఘవము. 15,16,17 తేదీలు మంచివి. పుష్యమి-17వరకు నూతన కార్య నిర్మాణము 18నుంచి యత్నకార్యదీక్ష. 18 బంధు దర్శనము ధననిక్కచ్చి. 18 ఇష్టమిత్ర గోష్ఠి శయ్యాభోగము ఆశ్లేష-17 వరకు స్వప్రజ్ఞా కార్యాలోచనము 18 నుంచి యత్నీకృత కార్య సాధనము 14 ఇష్టమిత్ర గోష్ఠి కార్యాటంకము 18 బంధుదర్శనము నాటకములు, సినిమాలు చూచుట. 19 ఇష్టమిత్ర గోష్ఠి కేళీవిలాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది, సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది. లాభము కూడా ద్విగుణీకృతముగానే ఉంటుంది. కానిహాని, క్లేశము సంప్రాప్తమవుతవి. 16 వరకు త్రిగుణీకృత లాభము 16నుంచి శత్రుభీతి. 17వరకు భీతి 17నుంచి సంపద. 18, 19 తేదీలు మంచివి. మఘ-17 వరకు వంచకులైన మిత్రులవల్ల మోసము 18 నుంచి స్వాధికారాభివృద్ధి. 14 బంధు దర్శనము సుఖ భోజనము 19 బంధు దర్శనము ధన లాభము ఇష్టమిత్రి గోష్ఠి స్వేచ్ఛా విహారము. పుబ్బ-17 వరకు విచిత్రవస్తులాభము 18 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము. 15 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్ర ధారణ. 19 బంధు దర్శనము ధనలాభము. ఉత్తర-17వరకు రాజకీయ వ్యవహార భీతి 18నుంచి అకారణ శత్రుత్వము. 15 బంధుదర్శనము అధిక వ్యయము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. అదృష్టము కలసివస్తుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని హాని, నిర్బంధ పరిస్థితి, విరోధము. పీడ సంప్రాప్తమవుతవి. 16వరకువ్యయము 16నుంచి లాభము 17వరకు చలనము 17నుంచి భీతి. హస్త-17 వరకు రాజకీయ వ్యవహారాటంకము 18 నుంచి ఈప్సిత కార్యవిఘ్నము. 16 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. చిత్త-17 వరకు రాజకీయవ్యవహార జయము 18నుంచి రాజకీయ వ్యవహార భీతి. 16 బంధు దర్శనము భోజనము వల్ల నీరసము.

తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. ఆరోగ్య ప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ద్విగుణీకృత అనారోగ్యము, దుఃఖము సంతాపము సంప్రాప్తమవుతవి. 16 వరకు భేదము 16 నుంచి ఇనుమడించిన వ్యయము 17 వరకు ఇనుమడించిన వ్యయము 17 నుంచి చలనము. స్వాతి-17వరకు రాజకీయ వ్యవహార జయము 18నుంచి రాజకీయ వ్యవహారాటంకము. 17ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి. విశాఖ-17 వరకు మిత్రజన సహాయము 18నుంచి రాజకీయ వ్యవహార జయము. 13 ఇష్టమిత్ర గోష్ఠి వింత వార్తలువినుట 17 బంధు దర్శనము సంఘములో గౌరవము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము. అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. సంపద ఇనుమడించి యుంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని పొరబాట్లు ఉంటవి. 16 వరకు సంతాపము 16నుంచి భేదము 17 వరకు ఆరోగ్యము 17 నుంచి వ్యయము. 13,14 తేదీలు మంచివి. అనూరాధ-17వరకు సంగీతసాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి 18 నుంచి రాజకీయ వ్యవహార జయము. 13 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 18 ఇష్టమిత్ర గోష్ఠి ప్రియవస్త్ర ధారణ. జ్యేష్ఠ-17 వరకు ప్రయత్నముతో కార్యసాధనము 18 నుంచి వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము. 14 ఇష్టమిత్ర గోష్ఠి అన్యసహాయాపేక్ష. 18 బంధు దర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 19 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్ర ధారణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. శత్రువులు నశించిపోతారు. కాని ఇనుమడించినభీతి, హాని, విడువనివ్యయము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించినజయము 16 నుంచి సంతాపము 17 వరకు జయము 17 నుంచి ఆరోగ్యము. 15, 16, 17 తేదీలు మంచివి. మూల-17 వరకు అకారణ శత్రుత్వము 18నుంచి నూతన కార్యనిర్మాణము. 14 బంధు దర్శనము చంచలమనస్సు. 19 బంధు దర్శనము నవీనకార్య ప్రయత్నము. పూర్వాషాఢ-17 వరకు ఆత్మబంధు వైషమ్యము 18నుంచి స్వప్రజ్ఞా కార్యాలోచనము. 15 ఇష్టమిత్ర గోష్ఠి ఉత్సాహము. 19 బంధుదర్శనము మానసోల్లాసము. ఉత్తరాషాఢ-17 వరకు ప్రాణమిత్రవైషమ్యము 18 నుంచి వంచకులైన మిత్రులవల్ల మోసము. 15 బంధు దర్శనము అన్య కులజులతో పరిచయము.

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు. శ్రవణం, ధనిష్ఠ 1,2,పాదములు

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని ద్విగుణీకృతమైన ఆపద, కార్యవిఘ్నములు క్లేశము, అవమానము సంప్రాప్తమవుతవి. 16 వరకు ధననాశము 16 నుంచి జయము 17 వరకు దరిద్ర దశ 17 నుంచి ఇనుమడించినజయము. 18,19 తేదీలు మంచివి. శ్రవణ-17 వరకు ధన విషయమై ప్రయత్నము 18నుంచి కించిద్ధనలాభము. 16 ఇష్టమిత్ర గోష్ఠి మనోవైకల్యము. ధనిష్ఠ-17 వరకు మిత్రజనవశ కార్యానుకూల్యము 18 నుంచి యత్నీకృత కార్యాలస్యము. 16 బంధు దర్శనము కఠిన సంభాషణ.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంపద ఇనుమడించి యుంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. స్త్రీలాభము సమకూరుతుంది, కాని హాని, శోకము సంప్రాప్తమవుతవి. 16 వరకు వ్యయము 16 నుంచి ధననాశము 17 వరకు అనారోగ్యము 17నుంచి దరిద్రదశ. 13, 14 తేదీలు మంచివి. శతభిషం-17 వరకు అకస్మిక రాజసన్మానము 18నుంచిక్రయవిక్రయ మూలక ధన లాభము 17 ఇష్టమిత్ర గోష్ఠి ఇతరులవలన క్రమ. పూర్వాభాద్ర-17 వరకు యత్నీకృత కార్యసాధనము 18 నుంచి మిత్రజనవశ కార్యానుకూల్యము. 13 ఇష్టమిత్రి గోష్ఠి ఘనకార్య ప్రయత్నము 17 బంధుదర్శనము దూర వార్తా శ్రవణము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, లాభప్రదమైన కాలము. కాని కలహము, భీతి, త్రిప్పట, వ్యసనము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన భీతి 16 నుంచి వ్యయము. 18,19 తేదీలుతప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. ఉత్తరాభాద్ర 17 వరకు స్వాధికారాభివృద్ధి 18నుంచి ఆకస్మిక రాజ సన్మానము 18 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 18 ఇష్టమిత్ర గోష్ఠి నిర్మలమనస్సు. రేవతి-17వరకు మిత్రజనసల్లాపము 18 నుంచి మిత్రజన సహాయము. 14 ఇష్ట మిత్ర గోష్ఠి సాహస కార్యాచరణము. 18 బంధు దర్శనము నాట్య దర్శనము 19 ఇష్టమిత్రిగోష్ఠి కేళీలోలత్వము.

రాయరఘునాథకృత పార్వతీ పరిణయం

కాళిదాసమహాకవి సంస్కృతమున రచించిన కుమార సంభవ గాథను తెలుగులో ననేకులు కావ్యములుగా రచించి యున్నారు. నన్నెబోడ శ్రీనాథుల తరువాత యీగాథను రసవత్తరముగా మలచిన వారిలో రాయరఘునాథ రాజును పేర్కొనవచ్చును. విజయనగర సామ్రాజ్యమునకు సామంత రాజ్యములుగా నుండి విజయనగర సామ్రాజ్య పతనానంతరము స్వతంత్రములై ఆంధ్ర భాషా యోష కమూల్యాలంకారములు సమర్పించిన దక్షిణదేశ సంస్థానములలో పుదుక్కోట యొకటి. ఈ పుదుక్కోటను పరిపాలించిన రాజన్యులలో సాహితీ పోషకుడై పేరుగాంచిన రాయరఘునాథ రాజు క్రీ. శ. (1769-1789) ఆంధ్ర ప్రబంధ సుందరికి సమర్పించిన పుష్పోపహారమే ప్రకృత గ్రంథమగు "పార్వతీ పరిణయము."

ఇదిఆశ్వాశ్వాసముల ప్రబంధం. సరస్వతి పత్రికాధిపతులచే క్రీ. శ. 1908వ సంవత్సరమున ముద్రింపబడి ప్రకటితమైనది.

కవులు భావనా ప్రపంచమున విహరించుచు కల్పనా చాతురీ విశేషము చేతనే కావ్యనిర్మాణ ముగా వింతరనుట సత్యమే యయినను కవి సంఘజీవి గనుక తన పరిసరములను నిత్యజీవిత విషయములను పూర్తిగా విస్మరింపరనుట లోకవిదితము. తమకు తెలిసియో తెలియకయో సమకాలీన జీవిత విశేషములందుప్రతిబింబించుచునేయుండును. ఇట్లు ఒకకాలపు సారస్వతము ఆనాటి సంఘజీవితమునకు దర్పణముగా భాసించును. ఇందు పార్వతీ పరిణయ కావ్య మాధారముగా నా కాలపు సంఘ జీవితమును దర్శించుటకు ప్రయత్నించుట జరిగినది.

పార్వతీ పరిణయము నందలి గాథ ప్రసిద్ధమైనదయ్యును నిందు కవి తన కాలమునాటి ఆచారవ్యవహారాదులను జొప్పించి కావ్యమున కొక నూతనత్వమును గల్పించినాడు. అచ్చపు తెనుగుతన మందు గోచరించును.

బోయి విజయభారతి (యం. ఏ.)

రాజకీయ పరిస్థితులు

నాటి సమకాలీన జన్యులలో పుదుక్కోట రాజులు శౌర్య సాహసములకు పేరుగాంచిరి. ఇరుగు పొరుగు రాజ్యములైన తంజావూరు మధుర, మైసూరు సంస్థానములతో నాడు వీరికున్న సంబంధ బాంధవ్యములను గూర్చి యీక్రింది పద్యమువలన తెలియగలము:

"త్రిశిరఃపురీ పరిబృఢ మనోనళినికి
బాల విభాకరులీల పోచి
చోళ రాజాస్థాన కేళీ గృహంబున
మణిదీపి కావళి మాడ్కిదసరి
మహి సూరి నరపాల మానసాంబోధిని
బాడబంబోయను పగిది వెలసి
తత్రయాన్య క్షమాధవ శుష్కవనులకు దావపావకమను దారి వెలసి
త్రిపుర హరణ విహరణ సంకుపిత నిటల
నయన నయన నటద్ధనంజయజయావహంబు శ్రీవిజయ రఘునాథ వసీంద్రు
సత్ప్రతాపంబుకనుపట్ట సంతతంబు" (1-31)

త్రిశిరఃపురి యనగా తిరుచినాపల్లి. ఇది మధుర సంస్థానమునకు కొంత కాలము రాజధానిగా నుండెను. మహిసూరు యనమైసూరు. చోళరాజ్యమనగాతంజావూరు సంస్థానము. ఇందు చెప్పబడిన విజయ రఘునాథుడు కృతికర్తకు తండ్రి.క్రీ. శ. 1730-69లో పుదుక్కోటను పాలించెను. వీరు మధుర, తంజావూరులతో స్నేహ సంబంధములుకలిగియుండిరనియు, మైసూరు రాజ్యముతో స్పర్ధలుండెననియు తెలియుచున్నది.

మనదేశమున ప్రాచీన కాలము నుండియు రాజు సర్వాధికారియై సప్తాంగ సహాయముతో రాజ్యాంగయంత్రమును నడపుచుండెను.సుప్రతిష్ఠిత రాజ్యమునకు ప్రభుత్వమంత్రులు ఆప్తులు భాండారము దేశము చతురంగబలము దుర్గములు ముఖ్యాంగములు.

నాటి అమాత్యులు ప్రజ్ఞాధురీణులై యుండనోపును. కాకున్న ప్రజ్ఞా హీనులైన మంత్రులనిట్లు పోషణచేయడు.

"బిచ్చముబెత్తి యాపయిన వేగుల
వారయి రూకపాతికల్
హెచ్చిన వాని మంత్రులతఁడెట్లన
నట్లనెపల్కి యెద్దులన్
బచ్చిక వేయకే మనిచి పాలను
బిండుక రండటన్న హా
తెచ్చెదమంద్రు వారలది తేనిది పీనికి
లేదు లాహిరిన్" (2-101)

యుక్తాయుక్త విచక్షణ లేక ప్రభువెట్లన్న నట్లేయనువారు దుర్మంత్రులని యితని భావము. పటిష్ఠ ప్రభుత్వమునకు పటిష్ఠ దుర్గములు నవసరమని వారు భావించిరి. దుర్గములులేని దొరతనము రాణింపదట.

"అంత మనసిజ మంత్రితో యావనాఖ్య
రాజవర్యుడు రోజ ముల్బలబలనట్టి
కార్యములు వల్క బాల్యంబు కమ్మితీసె
దుర్గములులేక యెట్లొప్పు దొరతనంబు" (2-24)

వీరి రాజధానియైన పుదుక్కోట పటిష్ఠదుర్గమై యుండనోపును. (పుదుక్కోట యనగా క్రొత్తకోట యని యర్థము)

రాజ్యాంగ నిర్వహణమున దళవాయి ప్రముఖపాత్ర వహించెను. చెరువునకు కట్టయెట్టిదో సేనకు దళవాయి యట్లట.

"చెరువునకుఁ గల్గు నీళ్ళను
దరియే గద యాపునట్లె దళపతి సేన
ల్మిఱుగఁగని పోవనీయఁడు
మరియే మావెన్క శత్రు మర్దన
మెసఁగున్" (2-108)

అని దళపతి ప్రాధాన్యము నుగ్గడించినాడు. ఇందును దళపతి కుండవలసిన ముఖ్యార్హతలివి:

"దళపతు లనగా నందరు
దళపతులా కారు పోటు దారి
యును బలా
బలములను వేళపాళలు
దెలియం గలవాడు దొరకితే వాసి
యనన్" (2-109)

ఈ రాజుల శౌర్య ప్రతాపములకు తగిన దళపతులే వారికిలభించిరనుట యొప్పును. మన్మథ శౌర్యమును వర్ణించు నీక్రింది పద్యము నుండి వారి యుద్ధ పద్ధతిని యూహింపనగును:

"కోటలవైచి యచ్చటను గోల్తల
నాన బలంబు వెట్టితా
గాటము గంజిరా తొడిగి కత్తిని
దూసుక యుండునట్టియ
ప్పోటరిన్ ఖచిక్కురని పూములు
కుల్మది నాటనేసి నీ
....."

నాటి సైనికులను గమనింపుడు.

"గోల గోల మంచుమూగి చిరి
గుంపుల దేనియలాను తేఁటిలేఁ
జిలకలుమించ నాకు గనిపించని
ప్రాకుల గుంపు గుంపులై
యలరె వసంతుఁడుక్కు పని హార్వు
జిరా ల్తొడిగించి చివ్వకుం
జిలుక పరాని నేకుఁదోర చెంగట
నిల్పిన రౌతులో యనన్. (3-15)

ఈ రౌతు లెట్టి వారైనను నాటి సైనికులు ఉక్కుపని చేసిన కవచముల్దరించి యిట్లే దొర చెంగట నిలిచి యాజ్ఞలకై నిరీక్షించిరనుట నిజము.

దక్షిణదేశమున నీ కాలమున "పాలెపు పద్ధతి" వ్యవహారము నందుండెను. రాజ్యమును కొన్ని పాళెములుగా విభజించి ఒక్కొక్క పాళెమునకు నొక్కొక్క పాళెగారును నియమించిరి. పాళెము నుండి వచ్చు ఆదాయమును కేంద్రమునకు కప్పము చెల్లించుటకును (కేంద్రమునకై) రాజునకై సైన్య నిర్వహణమునకును స్వప్రయోజనమునకును మూడు విభాగములు చేసి వినియోగించుచుండిరి. ఇదియే పాళెపు విధానము. తిక్కన కాలమునకే సీమాంతము లందుండు దుర్గ రక్షణ మునకై పాలెగాండ్లుండిరట. వీరికి జీతపు టూళ్ళును యుండెను. (విరాట పర్వము. (3-119) ఈపద్ధతియే కొంత మార్పులతో పాళెపు ప్రద్ధతిగా రూపొంది యుండవచ్చును. దండు దిగుటనే పాళెము దిగుట యని వ్యవహరించిరి.

"ఆరితిఁబాళెముందిగ
జార ముఖంబునను వినుచు సక్రోధుండై
తారకుడు సేన తోడుత
బోరున నేతెంచి కదిసి పోటును
బెట్టెన్" (6-40)

చారులు రాజ్యాకార్య నిర్వాహణమునందు మిక్కిలి ఉపయోగించువారు. రాజులు చార చక్షువులు గదా. పటిష్ఠ రాజ్యాంగములతో యీరాజ్యము సకల సంపదల కాలవాలమై యుండెననివిదితమగుచున్నది.

మతము

ఈరాజులు శైవులు. రాజులు ఏమతము నవలంబింతురో ప్రజలలో నధిక సంఖ్యాకులామతము ననుసరింతురన్న సూక్తి ననుసరించి పుదుక్కోట సంస్థానమున శైవము వర్ధిల్లెనని చెప్పనగును. కృతికర్త యగు రాయరఘునాథునికి స్వప్నమున శివుడు పార్వతీ సమేతముగా సాక్షాత్కరించి తమ కిర్వురకు బెండ్లి సేయింపుమని చెప్పెనట. రాజా వృత్తాంతమును సభా సదులకు ఆస్థానకవికిని తెలుప దలంచి వారిని పిలువగా ఆ స్థాన కవియగు వెంకనార్యుడే యావృత్తాంతమును వివరించి "ఇట్లు కదా"యని ప్రశ్నించెనట. వారి శివభక్తి తత్పరత యట్టిది. స్వప్నములయందు వారికిగల నమ్మికయు వాటి ఫలములను విదిత పరుపగల ఆస్థాన కవీంద్రుల నైపుణ్యమును నాటి రాజాస్థానములయందు పండితులకు గల స్థానమును తెలుపుచున్నవి. వెంకనార్యుఁడే యా స్వప్న పరిపూర్తికై పార్వతీ పరిణయ ప్రబంధ నిర్మాణమునకు పురికొల్పెను. రాయరఘునాథుని పూర్వీకుఁడగు రఘునాథ భూపతిని గూర్చి

"ఆరఘునాథ భూపతి మహోద్భుత
చర్యుఁడటంచు నిచ్చలున్
ధీర జనంబులెల్ల విను తింపగ
ధారుణి నేలె గానియా
పేరుకుఁ దగ్గ నామములు పెక్కు
వితమ్ములు తెల్పశక్యమే
వారికి శైవధర్మ పరిపాలన
మొక్కటి యొక్కుడై తగున్" (1-22)

యనినిపిరికయందు చెప్పబడినది. కవి తండ్రియగు విజయరఘునాథుఁడు

"దక్షిణామూర్తి సేవాని దక్షిణుండు
సంతతా ద్వైత సిద్ధాంత సక్తచిత్తు
....." (1-33)

డనట. వంశ పారంపర్యముగా వీరి శివభక్తి విస్తరించినది. ఈ రాజుల కులదైవము బృహన్నాయిక. రాయరఘునాథుఁడు తన కృతిని ఇష్ట దేవతా రమణుఁడగు గోకర్ణేశ్వరునికి యంకిత మిచ్చినాడు.

"బృహదంబి కాభిముఖ్యున
కహరీశాభిఖ్యునకు మహోన్నయ శిరో
గహన పరాస హనధురా
వహన విరాజత్స్వ పంచ వక్త్రాభ్యునకున్" (1-43)

అని షష్ఠ్యంతములలో చెప్పుటయే గాక తనను "శ్రీ మద్బృహన్నాయికా కృపా కటాక్ష సంప్రాప్త నిత్య మహా సామ్రాజ్య ధుర్యునిగా చెప్పుకొని నాఁడు.

ఆచార వ్యవహారములు

ఈకాలమున దక్షిణ దేశము నందంతటను వైదికమత ముజ్జ్వలముగా విలసిల్లినది. రాజులుబ్రాహ్మణుల కపూర్వ గౌరవము నొసగి వైదిక ధర్మ కర్మానుష్ఠానమునకు దోడ్పడిరి.

"శ్రోత్రియుఁడు దేవతార్చకై
శుద్ధ తోయ
పాత్రికనుబూని కొనిపోవు పగిదిఁ
గేల
జాలనత్తుక యోషధి ప్రస్థమునకు
నరిగె వెను ప్రక్క భయమునఁ
దిరిగి కనుచు" (3-61)

శ్రోత్రియుడు మైలసోకునేమోయని భయపడుచు పూజాపాత్రను బహు జాగ్రత్తగా గొనిపోవు పగిది హిమవంతుఁడు కూతునుకొనిపోయినాడట. నాటిఆచార పరాయణత్వమున కిది నిదర్శనము.

పూర్వము నుండియు అంగజ్ఞాన పరీక్షయందు మనవారి కభిరుచి మెండు. పసిబిడ్డలుగా నుండగనే యిట్టివి పరికించు చుండిరి.

"అంగజ్ఞాన పరీక్షకై చరణ
నాస్యాదు లేదేదియం
చుం గందోయి క్రమంబుగా నడు
గుచో సూర్యేందులంజూపయు
త్సంగా లంకృతయైన యాశిశువు" (2-19)

....."

"హస్త పాద తల దంతాస్యరోమా
వళుఁ లక్తంబు లగుచు నేరమణి
కుండు
నతినీల కేశము లల్పభోజన నిద్ర
లల్ప రోమంబు లేయతివ కమరు
స్థూలోరు యుగళంబు నూత్న
గండమ్ములు
సుప్రసన్నాస్యమే సుదతి కొప్పు!
బద్మకాంచన బింబఫలములవలె నతి
నాసాధరమే నాతికెసఁగుఁ
బిక సదృశ వాణి దక్షిణా
వృత్తనాభి
వృత్తమా కలకంఠి కరీంద్ర గమన
యంగుళద్వయ చిబుక యే యతివ
దాని
మగఁడు దీర్ఘాయువగునన్న మాట
వినమె" (3-143)

స్త్రీలక్షణములన్నియు నిందు పొందు పరచినాఁడు. బహుళము వీని నానాడు గమనించుచుండియుండవచ్చును. ఏకార్యమునకైనను ముందు శకునములుచూచు నలవాటు మనకున్నది. విగత భర్తృకలను దుశ్శకునముగా పరిగణించి వారెదురైనచో వారిని దిట్టుటయు గలదు. మన్మథ సంహారానంతరము రతీవిలాసము గమనించుడు:

"పెండ్లి మొదలు కొన్ని పెద్ద
కార్యాలకు
నేగునట్టి వారలెదుట నన్నుఁ
గన్నుఁ దిట్టు తిట్టు లన్నియు
దాశెదఁ
దద్విఖాత ఫలము తాళ వళమె" (3-111)

గౌళిపల్కులను పలక్షించుట మన యలవాటు.

"బల్లిపిల్ల లొకింత పల్కెనా యిది
యేమి
మంచిదా యని చెంచు మగువ
నడుగు" (2-165)

గౌళి పలుకులు చుంచుల పలుకులును శుభకరములట.

"ఇదియే ముందర శుభమగుఁ
బదివేలికమీద గౌళి పలుకును
జుంచు
ల్పదరునిది యెల్ల నేటికి
సుదతీమణి పల్కునట్ల శోభనమ
యగున్" (5-68)

గ్రహచలనముపై యపారవిశ్వాసము నుంచుచుండిరి.

"గ్రహవేత్త లరుదేరఁగరములు
మోడిచి
యనుకూలుఁడా గురుండనుచు
బలుకు" (2-165)

(ముగింపు వచ్చే ఆదివారం)

'క్రమశిక్షణ' అంటే ఏమిటి?

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ!

'పేం' బెత్తాం చేత్తోపుచ్చుకొని, మనమీద కళ్లెర్రచేసే "లెక్కల మేష్టారు" మొదలు, చేతి కర్ర "సాయం" తో అడుగేసికొంటూ నడిచే ముసలవ్వవరకూ-అందరూ— యీ రోజుల్లో క్రమశిక్షణనుగురించి చెపుతూవుంటారు. బుద్ధిమంతుడిలావుండి, పదిమంది చేతమంచిఅనిపించుకొమ్మని, వేళకు స్కూలుకు వెళ్ళాలని, స్కూల్లో నాటికిన్నూరు మార్కులు తెచ్చుకోవాలనే, క్రమశిక్షణ పాటించాలని చెప్పేవారే అందరూ.

క్లాసులో ఎవరు అల్లరిచేస్తున్నారో విని— తీగెల కళ్ళద్దాల సందుల్లోనుంచి తొంగితొంగి చూసే వృద్ధ తెలుగు మేష్టారు కూడాఅప్పుడప్పుడు-"ఏదర్రా! మీలో క్రమశిక్షణ? మా కాలంలో...."అంటూ ఉపన్యాసాలు మొదలెడుతాడు. హెడ్ మేష్టారుకూడా నాకు "డిసిప్లిన్ కావాలి" అంటూ అప్పుడప్పుడుమందలిస్తూవుంటాడు.ఇంట్లో నాన్న, అమ్మ ఒకవైపునా, పేరోవైపున నాయనమ్మ,అప్పుడప్పుడు తాతయ్యా-ఒకరేమిటి- పొద్దుటినుంచి సాయంత్రంవరకూ మనకు కనుపించేవారంతా 'క్రమశిక్షణ'ను గురించి, మన చెవులు బద్దలయ్యేలాగా ఉపన్యాసాలుచెస్తుంటారు.

అసలు యీ క్రమశిక్షణఅంటే ఏమిటి?

ఇంగ్లీషుమాట డిసిప్లైన్ మనం ఎప్పుడూ వింటున్నదే. దీనినే తెలుగులో క్రమశిక్షణ అని చెప్పుకొందాం.

అసలు క్రమశిక్షణఅంటేఎక్కడో ఎప్పుడో కనుపించేదికాదు. ప్రతి వ్యక్తి జీవితంలోనూ-అదేవిధంగా ప్రతిబాలుని జీవితంలోనూ-ప్రతిక్షణం యీక్రమశిక్షణయొక్కఅవసరం కనుపిస్తుంది.

స్కూలుకు వెళతాం, ఎప్పుడు వెళతాం? ప్రతిరోజూ అదేవేళకు-అంటే స్కూలుప్రారంభానికికొన్ని నిమిషాలముందు వెళతాము. అదే క్రమశిక్షణ.

సాయంత్రం కాగానే మైదానానికివెళ్ళి ఆడుకొంటాం.ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు ఆటలాడుకోవాలన్న అభిప్రాయంలోనే సగం క్రమశిక్షణవున్నది. ప్రతిరోజూ ఒక గంట, లేక రెండుగంటలసేపు ఆటలాడుకోవటం కూడా క్రమశిక్షణ.

మనలో చాలామంది పుదయాన్నే. ఒక్కొక్కరోజు నాలుగు గంటలకు నిద్రలేస్తారు, వాళ్ళే మరొకరోజున ఎనిమిది గంటలకు నిద్రలేస్తారు. స్థిరత్వంగాని, నిలకడగానీ వుండదు. క్రమశిక్షణ అంటే అలావుండకూడదు.

ఆమాటలో వున్నది అర్థమంతా క్రమశిక్షణ-అంటే క్రమమైన శిక్షణ. ప్రతిరోజు, ప్రతి పర్యాయమూ అదే క్రమాన్ని పాటించటం-అదే క్రమాన్ని పాటిస్తూ శిక్షణ పొందటం.

చిన్నతనం నుంచే, యీక్రమశిక్షణ బాలబాలిక లందరికీ అలవాటు కావలసిన అవసరంఎంతైనావుంది. పెద్దయిన తరువాత కూడా జీవితంలో ఒక క్రమమూ, ఒక మార్గమూ ఏర్పడుతాయి.

ప్రతిరోజూ పుదయాన, సాయంత్రాన స్నానం చేయటం, పరిశుభ్రమైన బట్టలు వేసికోవటం, తల దువ్వుకోవటం, వేళకు బడికి వెళ్ళటం కూడా క్రమశిక్షణాలక్షణాలే.

ఎంతమంది ఎన్ని విధాలా క్రమశిక్షణ గురించి చెప్పినా, అదివాళ్ళ కోసం కాదు, మనకోసమే కద్దా! స్కూలుకు అలస్యంగా వెళితే పాఠాలు పోతాయి. అదీ మనకే నష్టం.

ప్రతిరోజునా స్నానం చెయ్యకుండా, తల దువ్వుకోకుండావుంటే అనారోగ్యం వస్తుంది. అసహ్యమేస్తుంది.

పరిశుభ్రంగా వుండవలసిన మన దేహాలు ఎప్పుడూ దుమ్ముతోవుంటే వ్యాధులేవైనా రావటం జరుగుతుంది. వ్యాధులు రాకపోయినా, మనకే చీకాకు కలుగుతుంది.

మీరూ జీవితంలో క్రమశిక్షణ పాటించండి. "క్రమశిక్షణ"ను గురించి

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

1. కాజీపేట - హసన్‌పర్తి రోడ్ మధ్యన-
2. పెద్దంపేట - రామగుండం మధ్యన-
3. రామగుండం - రాఘవపురం మధ్యన-

} చెలిగాఫ్ స్తంభాల మధ్యన సొన్టు మొరం సప్లయి చేసి కుప్పవేయుట.

ప్రతి టెండర్ ఖరీదు రు. 2/-

పైన పేర్కొనబడిన పనులకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌కు 14-10-63 మధ్యాహ్నం 13-00 గం. వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, (డబ్లింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌కు 15-10-63 మధ్యాహ్నం 13-00 గం. వరకు అందజేయవలెను.

సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనులకు సీల్డు టెండర్లు 26-10-63 మధ్యాహ్నం 13-0 గం. వరకు అందునట్లు కోరుచున్నారు.

పని పేరు	పని యొక్క అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన మైకం
సికింద్రాబాద్ - కాజీపేట సెక్షన్‌లో జనగాం - రఘునాథ్‌పల్లి మధ్యన 177/9-10 మైలువద్ద 7/20'-0"గా వున్న బ్రిడ్జి నెం. 401కి 5/20'-0" గర్డర్ నిర్మాణం మరియు 4'-0" ద్వారా ట్రాక్ పెంచుట.	74,520/-	1,865/-

ఇతర వివరములు, ప్రతిది రు. 2/- ఖరీదయ్యే టెండర్ ఫారములను పోస్టుద్వారా 15-10-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు మరియు తరువాత వ్యక్తిగతంగా 25-10-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు పొందవచ్చును.

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదివ్యము

లోహభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపిడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గి మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాజైవద్య శాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

శ్రీ త్యాగరాజ

* నౌకాచరిత్రం *

(సంగీత నృత్య నాటిక)

కుమారి కమల, ఆమె బృందం
(రాధ, వాసంతి, లక్ష్మి, చంద్ర, షీల)
కృష్ణుడు, గోపికల కథగల చక్కటి సంగీత నృత్య ప్రదర్శన
నిర్వహణ: కమల

ప్రసిద్ధ నర్తకి లయకు, సుప్రసిద్ధ సంగీత దర్శకుని తాళానికి చక్కటి సమ్మేళనం

హైదరాబాదులో

ఈరోజూ, రేపూ ప్రదర్శనలు సాయంకాలం 6-30 గం.కు

రవీంద్రభారతిలో ప్రదర్శించబడును

రేట్లు: రూ. 10, 5, 3, 2.

ఉ॥ 11 గం. నుండి సా॥ 6 గం. వరకు రవీంద్రభారతివద్ద టిక్కెట్లు అమ్మబడును.

నిర్వాహకులు: విశ్వకళా ఇంప్రెసరియన్, రవీంద్రభారతి మేనేజింగ్ కమిటీ

—: బాలీయరక్షణ నిధికి :—

ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ సంఘం నిర్వహిస్తున్న ప్రదర్శన.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ: "ప్రథమ" పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 12

హైదరాబాద్ హిందీ ప్రచార సభ వారు 1963 ఆగస్టులో నిర్వహించిన ప్రథమ పరీక్షా ఫలితాలు:

శ్రీ మనోహర్‌సింగ్ (3752 కు ప్రథమస్థానం; శ్రీ నరహరి (903, కు ద్వితీయ స్థానం; శ్రీ మర్గంలచ కోటయ్య (1139) తృతీయ స్థానము లభించినది:

ప్రథమ శ్రేణి

9 27 30 54 63 75 77 120 28 36 43 68 71 72 80 83 85 86 88 89 98 201 7 15 31 36 41 78 331 409 40 41 55 57 69 601 22 44 64 719 73 815 21 23 52 57 68 84 904 6 43 62 90 98 1007 16 21 84 89 98 1101 12 22 28 29 39 46 80 81 83 95 1208 16 23 24 25 32 33 35 38 45 59 67 76 1332 69 70 86 98 1430 31 41 53 68 98 1586 1621 22 23 71 72 74 75 76 77 78 87 96 99 1737 59 73 79 84 1800 56 1858 65 66 1943 95 2002 37 39 46 73 77 79 91 97 2100 15 20 24 25 31 33 47 49 52 69 71 73 74 75 76 77 78 80 85 2215 17 19 50 64 69 81 2302 2439 42 45 2524 33 74 78 81 84 90 91 92 2601 38 42 47 50 56 80 83 2763 2806 12 22 50 52 59 61 69 94 2900 2901 3007 85 88 3229 73 75 81 90 98 3327 60 63 65 3435 53 62 66 72 83 90 3591 92 93 3711 12 23 32 34 36 41 42 43 44 45 49 50 51 52 71 78 83 3801 4 12 31 32 43 46 50 55 64 71 4044 83 4103 6 15 17 36 62 4307 8 11 13 25 27 70 84 85 92 93 94 97 4400 4470 4509.

ద్వితీయ శ్రేణి

17 18 28 32 39 47 48 49 50 51 52 53 59 61 62 65 66 67 68 69 70 71 72 73 74 78 80 82 87 88 90 91 92 93 94 96 115 18 22 23 24 25 26 27 29 30 31 33 35 37 38 39 41 44 45 46 47 48 50 52 53 55 57 58 59 62 65 69 74 77 78 79 84 87 93 94 95 99 200 205 8 9 11 12 14 22 25 34 35 38 40 42 44 50 53 63 81 87 94 96 328 29 32 35 46 48 49 55 56 65 70 78 99 404 7 8 10 411 14 15 37 45 56 58 63 66 84 92 93 96 99 506 9 59 90 95 96 600 606 7 13 14 17 20 29 33 40 42 52 53 60 61 62 66 67 70 78 82 85 86 702 5 17 22 32 36 37 57 61 63 72 75 78 80 84 85 86 87 88 90 810 13 14 19 20 22 25 26 34 73 83 95 917 21 22 33 34 47 48 73 74 82 84 86 87 89 91 92 99 1000 1 8 9 10 11 15 20 24 26 50 55 59 61 75 76 77 83 91 93 97 99 1100 6 7 9 11 16 19 23 24 26 36 41 63 73 77 86 87 91 93 94 97 1201 5 6 9 11 17 18 22 27 36 37 40 41 42 43 44 46 47 49 52 57 58 60 61 63 64 65 66 68 69 70 71 72 73 75 83 1305 6 8 30 33 42 45 46 47 48 50 51 57 58 65 74 78 89 96 99 1400 1 2 3 4 5 6 7 8 13 15 20 22 27 28 38 44 46 50 51 55 57 80 87 91 1500 12 18 19 29 38 44 46 51 55 57 80 90 1610 20 25 26 28 30 45 48 54 55 60 66 68 73 82 83 89 90 98 1700 3 4 18 19 21 30 31 32 45 52 71 72 74 75 76 77 85 86 90 91 93 1804 5 6 7 9 33 34 50 54 60 71 78 81 87 91 1905 9 10 1947 50 51 53 54 55 62 67 69 70 77 2003 5 8 12 21 22 34 35 40 48 50 52 56 58 59 61 63 66 68 75 76 78 87 92 95 98 2102 10 12 13 18 27 32 44 46 64 66 68 70 72 79 81 82 83 2203 4 11 12 14 18 20 21 22 27 29 37 53 54 56 57 59 62 65 66 68 71 82 84 90 94 96 2304 12 36 44 62 63 64 66 76 85 2405 6 7 20 24 26 35 40 41 43 44 46 48 49 51 52 53 62 64 67 91 92 2502 7 14 16 19 21 23 32 46 50 55 60 61 70 71 73 75 79 82 85 86 89 93 94 97 98 99 2602 3 6 7 8 9 15 17 19 20 21 26 33 34 41 44 53 54 57 58 59 61 67 68 70 77 81 89 2732 34 36 37 39 42 46 47 57 64 65 67 68 71 74 76 78 79 82 84 90 95 97 98 2802 7 10 13 14 15 16 17 18 23 25 26 27 33 34 35 37 38 39 42 60 63 73 75 79 2903 4 7 12 13 14 15 16 18 19 30 33 40 45 51 52 69 70 72 74 76 78 80 3011 12 14 26 32 37 39 40 47 52 55 59 75 78 81 84 87 89 3106 7 25 60 79 80 86 89 90 92 94 3225 30 32 33 36 38 40 42 48 61 76 83 85 89 91 94 99 3300 3329 30 31 32 38 43 50 53 59 3364 66 67 68 69 71 74 77 78 79 80 90 92 95 96 99 3402 4 5 17 24 38 42 46 48 54 58 64 67 71 76 77 82 84 88 92 94 96 3509 10 16 18 33 71 74 81 84 89 90 94 3613 14 17 21 23 26 30 32 33 36 64 73 79 80 81 82 83 86 87 98 3709 10 15 22 25 26 35 46 48 57 60 64 69 70 76 82 86 89 91 92 3805 13 16 17 23 25 26 33 36 41 42 44 48 49 53 54 60 61 63 66 69 78 79 81 88 3906 41 42 87 90 4015 21 26 27 47 54 55 65 98 99 4122 33 34 38 39 46 54 56 58 59 79 4211 4306 9 10 24 29 33 34 35 36 43 44 45 55 79 81 82 83 87 88 90 95 96 98 99 4401 2 3 33 36 39 56 66 73 77 79 89 4510 39 40 58 95 95 4617 20 24 25 58 63 66 67.

తృతీయ శ్రేణి

2 3 4 7 10 11 12 15 16 20 21 22 23 29 31 34 35 37 38 40 41 42 43 44 45 46 55 64 76 79 86 97 98 99 101 2 3 4 5 8 9 10 11 16 17 21 34 42 49 60 63 64 67 75 81 91 96 203 4 6 10 16 17 18 219 23 24 26 29 37 43 45 46 49 51 58 62 64 66 67 69 72 73 76 79 80 82 86 88 91 92 93 95 97 98 303 5 7 8 13 15 16 26 27 30 33 34 36 37 38 40 41 44 45 47 50 51 52 53 57 58 59 60 62 69 75 80 98 405 6 16 17 18 19 20 21 31 33 34 35 36 39 44 46 48 59 71 74 75 77 78 79 80 81 82 83 85 87 89 90 91 94 95 97 502 4 7 8 11 12 13 23 24 25 31 34 38 40 41 42 43 44 45 47 49 50 52 54 55 56 57 60 61 72 74 75 77 78 79 83 85 86 87 89 91 92 93 94 97 98 602 4 8 10 12 19 23 32 36 43 50 51 54 57 58 59 65 68 69 71 73 76 79 81 84 87 90 91 92 701 3 6 7 8 9 10 12 13 15 18 20 21 23 26 27 28 30 31 33 41 43 44 45 46 48 52 55 56 59 62 64 65 66 69 71 74 77 81 89 94 98 99 800 2 4 5 8 11 12 16 18 28 29 31 37 39 42 43 45 48 49 51 54 55 60 70 77 79 85 90 91 93 94 900 1 2 3 5 9 10 11 12 14 15 16 18 19 20 23 25 26 28 29 30 31 35 36 37 38 40 45 46 51 56 59 60 61 63 64 65 66 70 71 72 75 77 80 83 93 94 96 97 1003 6 18 25 27 43 46 47 58 60 62 63 73 74 80 81 87 88 92 96 1103 4 5 10 14 15 25 27 44 52 54 55 72 75 90 96 98 99 1200 2 4 7 10 19 21 26 31 39 54 55 56 62 77 78 79 81 82 84 85 87 94 95 96 97 99 1301 3 9 10 11 13 23 31 35 36 37 38 39 44 49 52 53 59 61 63 66 67 68 72 73 76 77 80 81 82 83 84 87 91 92 1409 10 11 12 14 16 17 18 19 21 23 24 25 26 29 36 37 39 40 42 43 45 52 54 56 70 71 72 73 77 88 89 90 92 95 99 1501 7 9 10 11 13 15 16 17 20 22 27 28 30 32 33 34 35 36 39 43 45 49 50 52 59 61 69 71 74 83 93 96 99 1600 3 4 9 11 12 15 16 18 24 29 31 32 33 35 36 37 38 39 42 43 46 47 52 57 59 61 62 64 65 67 69 86 91 94 95 1702 11 12 20 22 25 26 27 28 33 34 39 40 41 42 43 46 48 53 54 55 66 67 78 92 97 98 1803 8 11 12 14 15 16 19 21 24 26 29 36 37 39 43 45 47 51 52 59 62 70 75 76 77 80 84 88 89 90 93 94 97 99 1901 4 11 12 13 15 29 37 39 40 41 42 44 45 48 49 52 56 58 61 68 72 90 91 93 94 98 2004 6 7 9 10 11 13 14 15 16 18 23 24 25 27 29 30 36 41 47 49 51 54 55 57 60 64 65 70 71 72 81 82 83 84 85 86 90 93 94 96 99 2104 8 9 11 14 19 21 22 30 37 38 39 53 54 55 59 62 65 93 99 2200 1 2 6 9 10 13 16 23 24 25 26 32 33 34 35 36 49 51 52 55 61 63 67 72 76 79 80 83 86 88 89 92 93 94 99 2303 10 11 14 16 21 27 34 40 43 46 47 49 58 59 60 65 69 70 74 84 89 2401 2 3 4 10 11 12 27 30 38 47 55 60 61 63 65 66 70 72 73 80 83 85 8790 93 98 99 2504 5 8 9 10 11 12 13 18 27 36 38 45 49 52 53 56 58 59 62 63 66 72 77 80 83 87 2600 4 5 10 11 12 14 22 23 24 25 27 29 31 32 37 39 43 45 46 49 51 52 55 60 69 71 73 76 78 84 86 88 90 91 92 93 94 95 97 98 99 2702 4 5 15 16 18 23 24 25 27 29 31 33 35 38 40 41 45 49 52 53 54 56 58 59 60 61 62 66 70 72 73 75 77 81 83 91 92 94 96 90 2803 4 11 19 29 30 31 32 40 41 43 44 45 47 53 54 56 57 62 64 65 66 68 70 74 76 77 78 92 95 96 97 98 99 2902 5 6 8 9 10 11 17 2920 21 23 26 27 28 29 32 42 43 44 47 50 53 54 57 62 63 71 73 75 77 79 85 89 90 92 95 96 97 3003 4 5 6 9 13 18 19 21 22 23 25 27 28 35 38 45 48 49 50 54 57 61 62 70 72 80 83 90 93 96 98 99 3104 11 14 19 24 26 29 33 64 65 66 67 69 75 76 77 78 85 87 88 93 96 3200 2 3 6 8 18 22 23 24 26 27 31 34 35 39 41 43 44 45 46 47 52 54 59 63 67 69 70 79 87 92 95 96 3301 2 4 5 7 10 20 35 51 56 61 62 70 72 76 84 85 87 88 89 91 93 94 98 3400 3 6 10 13 15 16 18 19 22 23 26 27 32 33 34 36 37 39 47 49 50 55 56 59 60 63 65 68 73 74 75 78 81 85 91 98 3500 1 3 6 7 11 12 13 14 22 31 36 37 41 42 44 51 56 68 73 75 76 77 79 80 83 88 95 96 97 99 3602 3 4 5 7 10 11 15 16 19 20 25 27 28 31 35 37 38 39 40 41 42 43 52 54 61 63 67 71 75 78 84 85 88 90 91 94 99 3701 2 3 5 6 7 8 16 17 18 20 24 27 28 29 30 31 37 38 54 55 59 63 66 67 68 79 85 93 95 96 99 3800 7 11 14 15 18 19 21 24 27 30 34 35 38 39 47 52 56 3857 67 70 72 73 75 76 77 85 86 90 94 95 3909 12 13 17 19 20 22 37 43 46 54 55 57 61 62 64 70 76 77 84 85 86 89 91 92 95 97 99 4000 1 2 4 7 8 10 12 16 18 19 20 25 28 35 37 38 39 40 41 42 43 46 48 49 57 60 61 62 66 71 73 75 77 80 82 84 88 90 92 93 95 96 4101 4 5 18 19 26 31 32 35 37 40 41 42 44 47 48 49 50 52 57 61 63 65 67 68 74 75 76 78 84 86 89 92 94 4201 4 6 9 12 18 47 52 55 61 82 93 95 96 97 4312 14 16 18 19 21 22 23 26 28 31 32 37 38 39 42 47 52 53 69 77 78 86 89 91 4406 12 13 17 20 21 22 26 23 31 34 35 37 52 53 54 55 57 63 67 69 72 75 84 87 88 90 91 93 97 98 99 4503 4 6 7 8 12 14 17 23 28 36 37 41 49 59 78 79 90 93 96 97 98 99 4602 4 5 6 7 11 16 21 26 27 28 56 57 59 60.

గమనిక: మద్నూర్ కేంద్రం ఫలితాలు నిలిపివేయబడినవి.

సిద్దిపేట గ్రేన్ మార్కెట్ వ్యాపారుల ఎన్నికలు

[గోలకొండ పత్రిక విలేఖరి]

సిద్దిపేట, అక్టో 12

స్థానిక గ్రేన్ మార్కెటు వ్యాపారుల సర్వసభ్య సమావేశము శ్రీ కొమిరవెల్లి విశ్వనాథం అధ్యక్షతన ఎన్నికలు జరిగినవి. సమావేశమునందు ఈక్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు:

అధ్యక్షులు - టి. కోటయ్య, ఉపాధ్యక్షులు- కన్యలాలు బల్దావా, కార్యదర్శి- కూర అంతయ్య, సహాయ కార్యదర్శి- చకిలం వీరయ్య, కోశాధికారి- కాస్నగోట్టు వీరేశం. సభ్యులుగా: కొమిరవెల్లి విశ్వనాథం, అర్వపల్లి మల్లయ్య, సముద్రాల నర్సింలు, కాపర్తి వీరేశం, కూర విశ్వనాథం, నార్ల యీశ్వరయ్య, గౌరవ సలహాదారుగా శ్రీ గాశిశాంసేటు ఎన్నికైనారు.

9వ సంయుక్త వారం!

ఈ సంవత్సరమునకు ఉత్తమ హాస్యరస చిత్రం

సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్, మోహన్ ఛోటి, టున్ టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—రమేశ్ ఫిలిమ్స్ విడుదల

అఖరి వారం

29 వ వారం

బసంత్

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

అమ్మమ్మ

29వవారం: రాజరాజేశ్వరి-వరంగల్

2వ వారం: నాగేశ్వర్-కొత్తగూడెం

నేటినుండి: భారత్-కరీంనగర్

—ఛత్రియా విడుదల.

నేటి రాత్రి

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్:

ఇల్లరికం (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి.

అంజలి

సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30

—నవయుగ

నేటి రాత్రి

గురుదత్ ఫిలిమ్స్ (ప్రయివేట్) లిమిటెడ్:

సి. ఐ. డి.

(కొత్త ప్రింటు)

తా: దేవానంద్, వహీదా రెహమాన్, షకీల, జానీవాకర్.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా.

మనోహర్

సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30.

4వ సంయుక్త వారం!

వై. టి. యు. బారియా ఫిలిమ్స్ సమర్పించు:

కహీ ప్యార్ న హోజాయె

(కొంత ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: కె. ప్రవీణ్. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

తా: షకీల్, మహమూద్, అన్వర్ హుసేన్, ఓంప్రకాష్, జానీవాకర్.

నౌరంగ్-హైద్రాబాదు మినర్వా-సికింద్రాబాదు

ఆటలు: 3-15, 6-30, 9-30.

2వ వారం! స్టేట్- బారంగాబాద్

—అనిల్ ఫిలిమ్స్ C/o శ్యామ్‌సుందర్ పిక్చర్స్ ద్వారా విడుదల.

16వ సంయుక్త వారం!



ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30.

4వ సంయుక్త వారం!

దేశరక్షణ ప్రథమ బాధ్యత ఆ తర్వాతనే వ్యక్తి ఏది ఏమైనా సరే ఇదే దేశానికి ముక్తి —కాబూలీఖాన్

కె. అమర్ నాథ్స్:

కాబూలీఖాన్ (ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: కె. అమర్ నాథ్. సంగీతం: చిత్రగుప్త. పాటలు: మజ్రూ.

తా: అజీత్, హెలెన్, జయంతి, శామ్‌సన్, ఉల్హాస్, ముక్రి.

ప్యాలెస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాదు

ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.

6 వ సంయుక్త వారం

ప్రారంభం తప్పక చూడండి అయితే ముగింపును గుప్తపరచండి

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్

అక్షౌధికారం

నటీనటులు: యన్. టి. రామారావు, కృష్ణకుమారి, గిరిజ, రేలంగి, గుమ్మడి.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—వాణి విడుదల

హుస్నాబాదు సమితిలో గ్రంథాలయ ఉద్యమం

కరీంనగర్, అక్టోబరు 12

అక్టోబరు 7 నాడు శ్రీ జగ్గారెడ్డి (పంచాయతి సమితి వైస్ ప్రెసిడెంట్) అధ్యక్షతన హుస్నాబాద్ పంచాయత్ సమితి సమావేశములో కరీంనగరము జిల్లా లోకల్ లైబ్రరి అథారిటి చెయిర్మెన్ శ్రీ బి. వెంకట్రామారావు గ్రంథాలయ ఉద్యమమును గూర్చి ఇలా ఉపన్యసించారు:

"నాలుగు ప్రధాన సంస్థలు ప్రతి గ్రామములో ఉండాలి. ఈ నాల్గింటిలో ఒకటి గ్రంథాలయం-దీనినే నాల్గు స్తంభముల భవనము లేక నాల్గుస్తంభాల గ్రామరాజ్యపువ్యవస్థయని చెప్పవచ్చు. ఈ చతుస్సూత్ర ప్రణాళికను సాధ్యము చేయడానికి గ్రంథాలయ పన్ను పాతబకాయతో సహా వసూలు చేయుటయే సర్పంచులు, పంచాయత్ అధికారులందరు నడుము బిగించాలి., గాంధీజీ వాంఛించిన సమగ్ర గ్రామ స్వరాజ్యస్థాపనకయి పంచాయత్ రాజ్య ప్రణాళిక విజయవంతము కావాలని గ్రంథాలయ సేవకులు కృషి చేస్తున్నారు. కాబట్టి గ్రంథాలయ ఉద్యమ కల్యాణముకొరకు పంచాయత్ కమిటీ లన్నియు పూనుకొని గ్రామానికొక గ్రంథాలయాన్ని స్థాపించుటయేగాకుండా చట్టబద్ధమయిన గ్రంథాలయ పన్ను వసూలు చేయుటలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీలకు ప్రభుత్వమువారిచ్చు ప్రత్యేక గ్రాంటులపైననే ఆధారపడి అవి నిర్వహింపబడుచున్నవి. ప్రభుత్వమువారి లోకల్ లైబ్రరీ అథారిటీలకిచ్చు ఆర్థిక సహాయము చాలా చిన్న మొత్తము, అది ఏమాత్రము సరిపోదు. అసలు గ్రంథాలయ పన్ను వసూలు చేయబడినను చిన్న మొత్తమే అగుననియు, ప్రజా సమ్మతినిపొందుటకాలన్నట్లు మాత్రమే వసూలుచేయబడు ఇంటిపన్నుపై ప్రతి రూపాయికి నాల్గు నయాపైసలు వసూలుచేయుటకు చట్టము ఆదేశించుచున్నది.

కావున గ్రంథాలయపన్ను వసూలు చేయుటయనిన గ్రంథాలయ ఉద్యమ వాతావరణమును సృష్టించుటకయి జనశక్తిని జాగృతి చేసిన వారమగుదుమనియు, స్వరాజ్య ఉద్యమము నాటి నుండి నేటివరకు అధ్యక్షులు, కార్యకర్తలు, కవులు, సాంఘిక సేవకులు, గ్రంథాలయ ఉద్యమమును నిర్వహించుటలో మరువరాని పాత్ర వహించారనియు, ఆ సంస్కృతి సాంప్రదాయములను నేటితరమువారు పోషించి వారి ఆశయములను పూర్తి చేయాలనియు, నేడు గ్రంథాలయ ఉద్యమానికి లభించు ప్రభుత్వ ఆశీర్వాదములు, ప్రసారమువలె లభించు నామమాత్రపు ఆర్థిక సహాయమును, చట్టబలమును ప్రజలు సక్రమంగా వినియోగించుకొని ప్రతి గ్రామములో గ్రంథాలయములు ప్రత్యక్షమగునట్లు చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము చిరకాలమునుండి చేస్తున్న కృషిని వివరిస్తూ పంచాయత్ మున్నగు సంస్థలు, వ్యక్తులు అందరు సంఘ సభ్యులుగా చేరుటకును, సంఘ పక్షమున వెలువడు ఏకైక తెలుగు మాస పత్రికను అందరు నడుపాలని విజ్ఞప్తి చేశారు. తదనంతరము లోకల్ లైబ్రరీ అథారిటీ పక్షమున వెలువడిన కరపత్రములను సర్పంచులందరికి పంచబడినవి. సమావేశ అధ్యక్షులు శ్రీ జగ్గారెడ్డిగారు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరుగారును, సర్వశ్రీ కాసర్ల వీరయ్య, పోతూటి రాజిరెడ్డి (బ్రహ్మపురము) పంచాయత్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు మల్లయ్య (జనగామ) రత్నాకరరావు (నవాబుపేట) ఆర్. వి. మాధవరావు (రామవరం) లింగారెడ్డి (పోతారం) మున్నగువారు గ్రంథాలయ పన్ను వసూలుచేయుటను బలపరుస్తూ చర్చలలో పాల్గొన్నారు.

యువకుల సమావేశం: సర్వోదయ పర్వం

అక్టోబరు 8నాడు హుస్నాబాదులో శ్రీ కాసర్ల వీరయ్య ఏర్పాటు చేసిన యువకుల సమావేశములో జిల్లా సర్వోదయమండలి అధ్యక్షులు శ్రీ బి. వెంకట్రామారావు పాల్గొని సర్వోదయ ప్రచారము గావించారు,

సత్యము, అహింసలను విశ్వసించు వారందరు సర్వోదయ మిత్రులుగా చేరాలని విజ్ఞప్తి చేశారు. గాంధీజీ, వినోబాజీ, ఆశయములను ప్రపంచము నేడు గుర్తించినది. కావున భారతీయులందరు వారి రచనలను చదివి జీర్ణించుకోవాలని అన్నారు.

ఇదేసందర్భమున హుస్నాబాదు వంటి ఒక ముఖ్యగ్రామములో గ్రంథాలయమును స్థాపించుకొని గ్రంథాలయములేని కొరతను తీర్చాలని యువకులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాసర్ల వీరయ్య, దామోదర్ రావు, వెంకట్రామ్‌నర్సయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, ప్రేమ్‌చందర్, హన్మంతరెడ్డి, మైసయ్య మున్నగువారు చర్చలలో పాల్గొని ఒక గ్రంథాలయమును స్థాపించుటకు తీర్మానించుకొన్నారు.

పలువురు యువకులు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘసభ్యులుగా చేరినారు. ఇచటి యువకులు నాటకకళ అభివృద్ధిచేస్తున్న కృషిని ప్రశంశిస్తూ శ్రీ వెంకట్రామారావు యువకులను అభినందించారు.

భువనగిరిలో వ్యాపారులకు మున్సిపాల్టీ మద్దతు

(గోలకొండపత్రిక విలేఖరి)

భువనగిరి, అక్టో 12

హైదరాబాదునుండి వరంగల్లుకు వెళ్లు పి. డబ్ల్యు. డి. రోడ్డును విశాలముగా ఉండవలయునని ప్రభుత్వము భావించి టౌను ప్లానింగు శాఖవారలకు రోడ్లు సర్వేచేయుటకు ఆదేశించినది. ఆశాఖవారు భువనగిరి పి.డబ్ల్యు. డి. రోడ్డును సర్వేచేసి రోడ్డువెడల్పు 100 అడుగులు ఉండవలయునని నిర్ణయించి ప్లాను తయారుచేసి ఆ శాఖ అధికారులకు ఇట్టి ప్లానును అమలు పర్చవలయునని తెలియజేసిరి.

కాని భువనగిరిలో ప్లానుకు విరుద్ధముగా కొందరు వ్యాపారులు రోడ్డు బౌండరీ స్థలమును ఆక్రమించుకొని రోడ్డుదగ్గరలో రేకులతో షెడ్స్ నిర్మించుకొని వ్యాపారములు సాగించుకొనుచున్నారు. ఇట్టి నిర్మాణములు పి. డబ్ల్యు. డి. అధికారులు చూస్తూ కూడా వ్యాపారులను హెచ్చరించక మౌనం వహించడం చాల శోచనీయముగ ఉన్నది.

టౌనుప్లాను నకును మున్సిపల్ వారలు ప్రతిదినము చూస్తూ రోడ్డు ప్రక్కల డబ్బాలు వేసుకొనుటకు పైకిళ్లు ఇతరవస్తువులు పెట్టుకొనుటకు అనుమతిఇవ్వడము జరుగుచున్నది. కొన్నిటిపై అద్దెతీసుకోవడం, జరుగుచున్నది. మరియు ప్రభుత్వము నిర్ణయించిన రోడ్లపైన గృహములనిర్మాణము చేసుకొనుటకు అనుమతి ఇవ్వడములో మున్సిపాల్టీకి టౌనుప్లానింగు ప్లాను అర్థముకావడములేదా? మున్సిపల్ వారి అనుమతి పి.డబ్ల్యు.డి. వారి మౌనమువలన రోడ్డుననడచే బండ్లు, మోటర్లు ఇతర వాహనములకు బాటసార్లకు చాల ఇబ్బంది కలిగించిన వారగుచున్నారు.

టౌనుప్లాను గల ప్లానులుఉన్నరోడ్డు విస్తీర్ణమును అమలుపరుపుటకు ఆశాఖ అధికారులకు హెచ్చరికలుచేసి రాకపోకల ఇబ్బందిలేకుండ ప్రజానికమునకు సౌకర్యము కలిగించవలయునని అశించుచున్నారు.

కరీంనగర్‌లో సర్వోదయ సాహిత్య వారం

కరీంనగరం, అక్టోబరు 12

కరీంనగరం జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనములో జిల్లా కేంద్ర గ్రంథాలయము మరియు జిల్లా సర్వోదయ మండలి సంయుక్త ఆధ్వర్యమున అక్టోబర్ 2 వ తేదీన సర్వోదయ సాహిత్య ప్రదర్శనమును ఏర్పాటు చేయబడినది. శ్రీ కె. వి. నర్సింగారావు (పబ్లిక్ ప్రాసిక్యూటరు) జ్యోతిని వెల్గించుటద్వారా ప్రదర్శనము ప్రారంభించారు.

వివిధ భాషలలో గాంధీ, వినోబా సర్వోదయ సిద్ధాంతములకు సంబంధించిన సుమారు 600 సంఖ్యవరకు పుస్తకములును, భూదాన సర్వోదయ ఉద్యమానికి సంబంధించిన పోస్టర్లును, వివిధ వార్తా పత్రికలును, చిత్రపటములును అల్బములును, సర్వోదయ పాత్ర, మున్నగు సర్వోదయ ఉద్యమానికి సంబంధించిన పరికరములును. ఇతరవస్తువులును, ఈప్రదర్శనములో ప్రదర్శింపబడినవి.

వందల సంఖ్యలో జనమును, ఈ ప్రదర్శనముచే ఆకర్షింపబడుచున్నది. గాంధీ జయంతి నుండి ఒక వారము దినములు ఈ ప్రదర్శనము నిర్వహింపబడున్నట్లు శ్రీ బి. వెంకట్రామరావు గారు సభలో ప్రకటించారు.

ప్రదర్శనశాలకు వచ్చిన జనముచే జాతీయసమైఖ్యత పత్రములపైకూడా సంతకములు చేయించబడుచున్నవి.

IT FLOWS AS YOUR THOUGHTS FLOW.

INCO Statesman EASY FLOW FOUNTAIN PEN INK

Sponsored by Ind. & Com. Govt. of A. P.

8 వ సంయుక్త వారం

శ్రావ్యమైన పాటలతో ఉత్తమ వినోదం యిచ్చే చిత్రం.

రావల్ ఫిల్మ్స్:

దిల్ హి తో హై



★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, ఆగ.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుద్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

(డిసౌజ్ ఆర్యా పిక్చర్స్)

పునర్జన్మ

నిర్మాత: బి. సుబ్బారావు ఈ దర్శకుడు: ప్రత్యగాత్మ

దీపక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

సంతోషవార్త...!

సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు ఉ॥ 10-30 కు మరియు సా॥ 2-00 గం.

శుభదయం మరియు మ్యాట్నీ ఆటలు ప్రదర్శించుచున్నామని తెలుపుటకు

రాహత్‌మహల్ టాకీసు, హైద్రాబాద్

మేనేజిమెంట్ వారు సంతసించుచున్నందుకు

రేపటి నుండి

విజయాస్: మాయాబజార్

* తెలుగు *

తా: ఎన్. టి. రామారావు సావిత్రి, నాగేశ్వరరావు.

దిగువ తగ్గింపు రేట్లతో

బాక్స్: రు. 2/-, రిజర్వుడు: రు. 1-25, జనరల్: రు. 1/-

మొదటి తరగతి: 0-80 న. పై, రెండవ తరగతి: 0-60 న. పై.

మూడవ తరగతి: 0-40 న. పై.

రాహత్‌మహల్ టాకీస్

ముషీరాబాద్, హైద్రాబాద్. ఫోన్: 32647.

హైద్రాబాద్ పాలిటెక్నిక్

రామంతపూర్ P. O. 13

హైదరాబాద్- (ఆం. ప్ర.)

దిగువ సుదాహరించిన పదవులలో నియామకము కొఱకు దరఖాస్తులు, 25-10-63 వరకు ప్రిన్సిపాల్‌కు అందజేయవలెను.

(1) హెడ్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖ: (వేతనం: రు: 600-1000)

విద్యాయోగ్యతలు: బోధనలో కనీసం 2 సం॥ ల అనుభవంతో వృత్తిలో 5 సం॥ అనుభవం కలిగి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో కనీసం 2 వ తరగతి డిగ్రీపొంది వుండవలెను. ఉన్నతయోగ్యతలు గల అభ్యర్థులకు యిది సడలింపవచ్చును.

(ఒక పదవి)

రిటైరయినవారుకూడా దరఖాస్తు చేయవచ్చును.

(2) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో అసిస్టెంట్ లెక్చరర్ (వేతనం రు: 260-500)

విద్యాయోగ్యతలు: సివిల్ ఇంజనీరింగ్‌లో కనీసం 2 వ తరగతి డిగ్రీ (ఒక పదవి)

(3) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో డిమాన్‌స్ట్రేటర్ (వేతనం: రు: 160-300)

విద్యాయోగ్యతలు: సివిల్ మెకానికల్ ఇంజనీరింగ్ లేక డి. సి. ఇ. లేక డి. ఎమ్. ఇ. లలో కనీసం 2 వ తరగతి డిప్లొమా. (ఒక పదవి)

ఒక సంవత్సరం ప్రొబేషన్‌బట్టి పై పదవులు ఖాయమైనవి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పాతరేట్ల ప్రకారం కరువుభత్యం కలిగియున్నవి. ఖాయమైన తరువాత ప్రావిడెంట్‌ఫండ్ వర్తించును.

అభ్యర్థులు తమ దరఖాస్తులపెంట, తమ సర్టిఫికెట్లు, పెన్షనరీ మోనియల్స్ రాష్ట్రపరచు కాపీలు జతపరుచవలెను.

ఇంటర్‌వ్యూ కొఱకు ఎన్నికైన అభ్యర్థులు తమ స్వంతఖర్చుపై స్టాఫ్ సెలక్షన్ కమిటీ ముందు హాజరు కావలెను.

సం: ప్రిన్సిపాల్.

కేంద్రం మధ్యన విశాలమై నట్టివి మరియు మంచి సౌకర్యములు గల

ఆస్తులు నేడే మా గొప్ప వేలం

అమ్మకంద్వారా ఎక్కువ పాటదారుకు అమ్మబడును

ఉదయం 10-30 గం॥

కాచిగూడ స్టేషన్‌రోడ్‌లో ప్రభాత్ టాకీసు సమీపమున అధునాతనమైన అన్ని సౌకర్యములతో విశాలమైన బంగ్లా, హోటళ్ళకు, లాయర్లకు డాక్టర్లకు తగినట్టి దానిని 2 భాగములలో ప్రతీది సుమారు 1000 చ. గజములు గలిగి ఒక భాగం వెంటనే స్వాధీనంతో అమ్మబడును.

సా॥ 2-30 గం॥

చాదర్‌ఘాట్ నుండి అంబర్‌పేటవెళ్ళే రోడ్డుపైన కాచిగూడ, తజ్జిజైలు ఎదుట గల సుమారు 1500 చ. గ. విశాల్యంతో వెంటనే స్వాధీనపరుచబడి మా ఖాతాదార్లచే కోరబడిన విధంగా 2 భాగములలో అమ్మబడును.

షా & కంపెని

(సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్,

ఫోన్: 35843.

లక్ష్మి ఇంజనీరింగ్ కార్పొరేషన్

నారాయణగూడ, హైద్రాబాద్.

ప్యాకేజ్ ప్లాన్ ప్రారంభోత్సవం - ఎల్లారెడ్డి

నిజామాబాద్ జిల్లా యెల్లారెడ్డిలో వ్యవసాయ శాఖా మాత్యులచే 15-10-63 మంగళవారంనాడు జరుపబడే ప్యాకేజ్ పథకం ప్రారంభోత్సవ సందర్భమున ఉర్సస్ ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లు మొదలగువాటి ప్రదర్శనము మరియు ప్రయోగము జరుపబడును.

మా స్టాల్స్‌కు దయచేయండి

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ సుదాహరించిన పనిని 9 మాసములలోపున పూర్తి చేయుటకు గాను నిర్ణీతఫారాలలో టెండర్లు 2-11-1963 మధ్యాహ్నం 13-0 గం॥ వరకు తీసుకోబడును :-

	పనియొక్క అంచనా విలువ	డిపాజిట్ పైకం
మౌలాలి మరియు మల్కాజ్‌గిరి మధ్యన కొత్త ట్రాన్‌షిప్ యార్డు మరియు సికిందరాబాద్- మన్మాడ్ మరియు సికిందరాబాద్- దోర్నాచలం లైన్ల మధ్యన కార్డులైన్ ఏర్పాటు పనితో కలుపుటకు కల్వర్టు నిర్మాణం	రు. 2,70,000/-	రు. 6,750/-

ఇతర వివరములు టెండర్ ఫారములు ప్రతిదాని ఖరీదు రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్; (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికిందరాబాద్ నుండి పొందవచ్చును.

18-10-63 ఉదయం ఆటతో ప్రారంభం

మహాభారతం లోని విరాటపర్వగాథ ఆధారంగా నిర్మించబడిన ఉత్తమ చిత్రం



తదుపరి మార్పు

బసంత్ ★ అంజలి ★ శ్రీరామా

హైద్రాబాదు — సికింద్రాబాదు — వరంగల్

16-10-63 నుండి అడ్వాన్సు బుకింగ్

బసంత్‌లో ఉ॥ 10 నుండి మ॥ 12 గం. వరకు మరియు ఆటల సమయములలో అంజలిలో ఆటల సమయములలో మాత్రమే.

4 వ సంయుక్త వారం!

జీవిస్తున్నది తన కోసం కాదు; కర్తవ్యపాలన, సేవాధర్మం ఈ రెండే తరణోపాయాలని నమ్మి ఆత్మత్యాగంచేసి పేరంటాలైన గృహిణి గాథ.

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

నిర్మాణం: డి. కృష్ణమూర్తి. దర్శకత్వం: బి. ఎస్. నారాయణ.

సంగీతం: పామర్తి మరియు బి. శంకర్ రావు (హైదరాబాద్)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, రమణారెడ్డి, చదలవాడ, సత్యనారాయణ.

కమల్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం! శ్రీ రామ - వరంగల్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.